ప్రజాశక్తి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం

జనవరి 1

2018

12 పేజీలు

భారత్‌కు పతకాల పంట



మిగతా 4లో

నయనోత్సవమై వచ్చే..నవ వసంతం

నవ వసంతానికి కోటి ఆశలతో ప్రజలు స్వాగతం పలికారు. చేదు జ్ఞాపకాలను మిగిల్చిన 2017 కాలగర్భంలో కలిసి పోయింది. పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి, సాగునీటి సమస్యలు ఇలా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జలాశయంలో నీరు ఉన్నా ఎంత మేరకు ఉపయోగ పడుతాయో తెలియని పరిస్థితులు న్నాయి. రైతుల్లో ఆందోళన నెలకొని ఉంది. ప్రజల జీవన విధానం మారి పోతుం దని చెప్పిన ప్రభుత్వాలు ఆదిశగా ఎలాంటి చర్యలూ చేపట్టడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఏ ఒక్కరికీ ప్రశాంతంగా ఉండ నివ్వడం లేదు. ఈ ఏడాదైనా మా బతుకులు మారుతాయని ఆశతో 2018కి స్వాగతం పలికారు.



కాలగర్భంలో 2017 కేకలు.. కేరింతలు భారీగా సంబరాలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నూతన సంవత్సరానికి జిల్లా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. నగరంలోని కళాశాలు, పాఠశాలు, వీధులు, ఇళ్లు, ప్రతి చోట హ్యాపీ న్యూ ఇయర్ అనే నినాదాలతో

మిగతా 4లో



జెవివి ఆధ్వర్యంలో స్థానిక జెఎస్ ట్రస్టులో నవ వసంతానికి స్వాగతం పలుకుతూ గెట్ టుగెదర్

పర్యాటకులతో పోటెత్తిన కోడూరు తీరం

మధ్యపేజీలో

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

12లో

2 నుంచి 'జన్మభూమి-మాఊరు'

ప్రజాశక్తి-వెంకటాచలం

'జన్మభూమి మాఊరు' సమావేశాలు జనవరి 2 నుంచి 11 వతేదీ వరకు జరుగుతాయని ఎంపిడిఒ మధుసూధన్‌రావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎపి ఉత్తర్వుల మేరకు గ్రామాల్లో జరుగు 5 వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో 1, సమాజ వికాసం, 2, కుటుంబవికాసం, 3, సమ్మిళితవృద్ధి లక్ష్యాలు, విజన్ 2029-2050, 4సాంస్కృతిక కార్యక్రమాలు, 5 బహుమతులు అందజేస్తారని తెలిపారు.సమావేశాలకు మండల స్థాయి అధికారులు తహశీల్దార్, ఎంపిడిఒ, ఇఒపిఆర్‌డి, మూడు బృందాలుగా ఏర్పడి మండలంలోని అన్ని గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తారు. 2వతేదీన సర్వేపల్లి, ఇస్కపాళెం, పుంజులూరుపాడు, 3వతేదీన ఎగువమిట్ట, తాటిపర్తిపాళెం, కందల పాడు, 4వతేదీన కనుపూరు, పాలిచర్లపాడు, అట్రంవారికండ్రిగ, 5 చవటపాళెం, ఇడిమేపల్లి, రామదాసుకండ్రిగ, 6న కంటేపల్లి, కాకుటూరు, అనికేపల్లి, 8న కసుమూరు, ఈదగాలి, నిడిగుంటపాళెం, 9న చెముడుగుంట, గుడ్లూరువారి పాళెం, తిక్కవరపాడు, 10న పూడిపర్తి, తిరుమలమ్మపాళెం, కురిచర్లపాడు, 11న వెంకటాచలం మండల కేంద్రాల్లో జరుగునని తెలిపారు. సమావేశాన్ని అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



కాకాణితోనే పార్టీ అభివృద్ధి

ప్రజాశక్తి - మనుబోలు

వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి నాయకత్వంలోనే అన్ని విధాలుగా పార్టీ అభివృద్ధి చెందుతుందని వైసిపి మండల అధికార ప్రతినిధి దాసరి మహేంద్ర వర్మ అన్నారు. ఎంఎల్‌ఎని ఆదివారం కలసి ఆయన నూతన సంవత్సరం సందర్భంగా పూల బుకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. తమ ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు. కాకాణి ప్రతి కార్యకర్తనూ గుర్తించి వారి సమస్యను పరిష్కరిస్తున్నారన్నారు. రచ్చబండకు పల్లెల్లో మంచి ఆదరణ ఉందన్నారు. పార్టీకతీతంగా ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తున్నారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి గెలుపు తథ్యమన్నారు. రాష్ట్రంలోనే వచ్చే ఎన్నికల్లో వైసిసి అధికారంలోకి వస్తుందని జనగ్ సిఎం అవుతారన్నారు. తాము అహర్నిశలూ పార్టీ కోసం పనిచేసి వచ్చే ఎన్నికల్లో విజయం కోసం కృషిచేస్తామన్నారు. ఆయన వెంట మాజీ జెడ్‌పిటిసి దాసరి భాస్కర్ గౌడ్ ఉన్నారు.

తాగునీటికి ఇక్కట్లు

ప్రజాశక్తి-సీతారాంపురం

తాగునీటి కోసం ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పాలకులు, అధికారులు మాత్రం పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దాంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల పైపులలైన్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో మోటర్లు సక్రమంగా పనిచే యడంలేదు. తాగునీరు నాలుగురో జులకోసారి వస్తున్నాయి. బిందె నీరు కావాలంటే కుళాయిల వద్ద గంటల తరబడి వేచిచూడాల్సి వస్తుంది. అసలే కరువుతో సతమత మవుతున్నారు. కుటుంబ పోషణ కోసం పనులకు వెళ్లాలన్న బిందె నీటి కోసం సమయమంతా వృథా చేస్తున్నారు. పనిచేస్తేనే పూటగడిచేది. లేకుంటే పస్తులుండాల్సిందే. ఇకనైనా సంబంధిత అధికారులు తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

జోరుగా మద్యం బెల్టు షాపులు

గ్రామాల్లో క్షీణిస్తున్న శాంతిభద్రతలు నిద్రమత్తులో అధికారులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

జోరుగా మద్యం బెల్టుషాపులు వెలుస్తున్నాయి. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. పచ్చని పల్లెల్లో శాంతిభద్రతలు క్షీణిస్తు న్నాయి. మద్యం బెల్టు దుకాణాలను నియంత్రించే విషయంలో ఎక్సైజ్ శాఖ అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సేకరించిన మేరకు.. మండలంలో ఇటీవల కాలంలో మద్యం బెల్టు దుకాణాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. మండలం లోని 20 పంచాయతీలకు గాను ముదివర్తి పాళెం, మైపాడు, గంగపట్నం, కుడితి పాళెం, ఇందుకూరు పేట, ఆదెమసత్రం (జగదేవిపేట) గ్రామాలలో ప్రభుత్వం



మొత్తం 8 లైసెన్స్‌డ్ మద్యం దుకాణాలను మంజూరు చేసింది. ఈ ఎనిమిది లైసెన్స్‌డ్ మద్యం షాపులకు అనుబం ధంగా 10 నుంచి 20 మద్యం బెల్టు షాపులు ఏర్పడుతుండడం సహజమే. ప్రత్యేకించి మండలంలో ఒకొక్క పంచాయతీలో 5 నుంచి 10 వరకు బెల్టు దుకాణాల వంతున మండల పరిధిలోని మొత్తం 64 గ్రామాల పరిధిలో 100 నుంచి 150 వరకు బెల్టు దుకాణాలు నడుస్తుండడం గమనార్హం. మండలంలో విచ్చలవిడిగా మద్యం అక్రమ దుకాణాలు వెలుస్తున్నప్పటికీ సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులలో ఎటువంటి చలనం లేకపోవడంపై విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. మద్యం బెల్టు దుకాణాల విషయంలో ఎక్సైజ్ శాఖ అధికారుల మౌనంగా ఉండడానికి ప్రధాన కారణం భారీగా ముడుపులు అందుతుండడమే అన్న ఆరోపణలున్నాయి. మండలంలో ఎక్కడ చూసిన మద్యం అందుబాటులో ఉండడంతో మందు బాబుల ఆగడాలు అధికమైపోతున్నాయని సంబంధిత గ్రామాల ప్రజలు వాపోతు న్నారు. మద్యానికి యువకులు ఆకర్షితులై పెడ దారులు తొక్కుతున్నారు. దాంతో వారి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన చెందు తున్నారు. మద్యం మత్తులో మందు బాబులు చేస్తున్న వీరంగానికి అడ్డు అదుపు లేకుండా పోతోంది. వారు ఉపయోగిస్తున్న అసభ్యపదజాలాలతో మహిళలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. అంతేకాక అప్పుడప్పుడు ఘర్షణలు చోటుచేసుకుంటూ శాంతి భద్రతలకు తీవ్ర విఘాతం కలుగుతోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విచ్చలవిడిగా మద్యం లభిస్తుండడంతో పలు ప్రాంతాలలో పేకాట జోరుగా సాగుతోంది. దాంతో ఇళ్లలోని విలువైన సామగ్రి మాయమై పోతోందని గృహిణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల ఉన్నతాది కారులు జోక్యం చేసుకొని విచ్చలవిడిగా వెలుస్తున్న మద్యం అక్రమ దుకాణాలపై చర్యలు తీసుకొని అటు కుటుంబాలలో, ఇటు గ్రామాలలో క్షీణిస్తున్న శాంతిభద్రతలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

యుద్ధ ప్రాతిపదికన లిఫ్ట్ ఇరిగేషన్ పనులు

ప్రజాశక్తి - మనుబోలు

కండలేరు నుంచి కనుపూరుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టామని కనుపూరు ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ వర్దినేని మస్తాన్‌నాయుడు తెలిపారు. ఆదివారం మండలం లోని రాజవోలుపాడు సమీపం లో జరుగుతోన్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఇరిగేషన్ డిఇ అనిల్ కుమార్‌రెడ్డితో కలసి పరిశీలించారు. మండలంలో కనుపూరు ఆయకట్టు కింద సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. దాంతో వ్యవసాయ



శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పందించారు. యుద్ధ ప్రాతిపదిన పనులు చేపట్టి కండలేరు నుంచి పైప్ లైన్లు వేయించి నీటిని లిఫ్ట్ చేసి కనుపూరు కాలువకు అందించేలా చర్యలు తీసుకోమని ఆదేశించారు. దాంతో ఆదివారం జంగిల్ క్లియరెన్స్ పనులు ముమ్మరంగా సాగాయి. ఈ సందర్భంగా కనుపూరు ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ మస్తాన్‌నాయుడు మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ పరిధిలోసెంటు భూమిని ఎండనీయమన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించి పంటలు పండిస్తామన్నారు. ఆయన వెంట ఎఇ వెంకటేశ్వర్లు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రోడ్డు ప్రమాదంలో మహిళ తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన ఆదివారం చోటుచేసుకుంది. సమాచారం మేరకు.. తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాళెం గ్రామానికి చెందిన రాయపు రమణమ్మను బైక్ ఢీ కొంది. పాపిరెడ్డిపాళెం గ్రామానికి చెందిన పవన్ మోటర్‌బైక్‌లో వస్తుండగా మండల ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ప్రమాదం జరిగింది. మేస్త్రిగా వ్యవహరిస్తున్న రమణమ్మ పనుల కోసం కూలీలను పిలిచేందుకు వెళ్లి వస్తుంది. మోటర్‌బైక్ వెనుకవైపు నుంచి ఆమెను ఢీ కొంది. ఈ ప్రమాదంలో రమణమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ ఆమెను కుటుంబ సభ్యులు చికిత్స కోసం ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పోర్టుకు పోటెత్తిన సందర్శకులు



ప్రజాశక్తి - ముత్తుకూరు

ఈనెల21 నుంచి 31 వరకు కృష్ణపట్నం పోర్టు సౌత్ లోని సెయిలింగ్ బీచ్‌లో జరిగిన జాతీయ, అంతర్జాతీయ స్థాయి సెయిలింగ్ పోటీలను తిలకించేందుకు సందర్శకులు అధిక సంఖ్యలో పోటీలను తిలకించారు. పోర్టు యాజమాన్యం సందర్శకుల రాక,పోకలకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా ఏర్పాట్లను చేయడంతో దేశంలోని వివిధ రాష్ట్రాలనుంచి అనేక మంది సందర్శకులు వచ్చారు. సందర్శకుల సందర్శనానర్ధం పోర్టు యాజమాన్యం సెక్యూరిటీ నిబంధనలను సవరించడంతో పోర్టును చూడాలన్న అనేక మంది ఇదే అదనుగా పోర్టుకు వచ్చారు. పోర్టును, సెయిలింగ్ పోటీలను, వివిధ దేశాల సెయిలర్‌లను చూశారు. ఉదయం7నుంచి సాయంత్రం 6గంటల వరకు పోర్టుకు సందర్శకులు రావడం పోవడం జరుగుతోంది. భారత్‌లో అతిపెద్ద సెయిలింగ్ బీచ్ కావడంతో ఇతర రాష్ట్రాల నుంచి ఈబీచ్‌ను తిలకిం చేందుకు అనేకమంది వచ్చారు.చివరి రోజు ఆదివారం కావడంతో సందర్శకుల తాకిడి ఎక్కు వైంది.సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోర్టు యాజ మాన్యం ఏర్పాట్లను చేసింది. నీటిలోనికి దిగనీయకుండా తీరం వెంబడి సెక్యూరిటీని పటిష్టం చేయడంతో ఎలాంటి ప్రమాదాలు జరగలేదు. సెయిలింగ్ పోటీలకు వెళ్లేవారికి ప్రత్యేక గేటు పాస్‌లు ఏర్పాటు చేశారు. తాగునీటిని కూడా సమకూర్చడంతో సందర్శకులకు ఎలాంటి ఇబ్బంది కలుగలేదు. విదేశీ సెయిలర్‌లతో సందర్శకులు ఫొటోలు దిగడం, బీచ్‌లో సెయిలింగ్‌బోట్‌లు ఉండడంతో వాటి మధ్య నిలబడి ఫొటోలకు దిగారు. పోర్టులో షిప్‌లు ఎగుమతులు, దిగు మతులు జరుపుతుండడంతో వాటిని తిలకించారు.

గిరిజనుల శ్రమదానం

ప్రజాశక్తి - మనుబోలు

చిన్నపాటి గాలులు వచ్చినా చెట్టు కొమ్మలు విరిగి తరచూవిద్యుత్‌కు అంతరాయం కలిగేది. దాంతో గిరిజనులే శ్రమదానం చేసి వాటిని తొలగించి సమస్యను పరిష్కరిం చారు. మనుబోలు లోని చంద్రమౌళి నగర్‌లో చెట్లు ఏపుగా పెరిగి కొమ్మలు తీగలకు తగిలేవి. దాంతో విద్యుత్ తీగలు కదిలి పదే పదే సరఫరాకు అంతరాయం జరిగేది. దాంతో ఆదివారం వైసిపి మండల అధికార ప్రతినిధి దాసరి మహేంద్రవర్మ ఆధ్వర్యంలో గిరిజనులు శ్రమదానం చేసి వాటిని తొలగించారు. ఎప్పటి నుంచో ఉన్న సమస్య తీరడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.

పల్లెల నిండా 'బెల్ట్'లే!

విచ్చలవిడిగా మద్యం బెల్ట్‌షాపులు, మామూళ్లమత్తులో పోలీసులు



కూల్ డ్రింక్ షాపు మాటున నిర్వహిస్తున్న ఓ బెల్ట్‌షాప్

ప్రజాశక్తి - వాకాడు

వాకాడు మండలంలో బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు. పోలీసులు మామూళ్లమత్తులో జోగుతూ బెల్ట్‌దు కాణాలను చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. మండలంలోని కోరువాక, కల్లూరు కొత్తపాళెం, రాయదొరువు, చినతోట, వైట్‌కుప్పం, లైట్‌హౌస్, శ్రీపురం, నిమ్మవానితిప్ప, వేణుగో పాలపురం గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్‌షాపు లున్నట్లు తెలుస్తోంది. ఒక్కో గ్రామంలో రెండు నుంచి మూడు బెల్ట్‌షాపులున్నట్లు తెలుస్తోంది. రావిగుంటపాళెంలోని మద్యం దుకాణం నుంచి మద్యం సీసాలు గ్రామాలకు చేరుతున్నట్లు తెలుస్తోంది. గతంలో బెల్ట్‌షా పుల నిర్వహణకు వేలం వేసేవారు. గ్రామ పెత్తందారులకు కప్పం చెల్లించి గ్రామాల్లో మద్యం విక్రయాలు సాగించేవారు. అయితే బెల్ట్‌షాపులపై నిషేధం విధించడంతో పెత్తందారులు రహస్య వేలాలకు తెరలేపారు. రహస్యంగా వేలం వేసి కప్పం కట్టించుకుని బెల్ట్‌షాపుల నిర్వహణకు అనుమతిస్తున్నారు. వీటివలన గ్రామాల్లో తరచూ వివాదాలు చోటు చేసుకుంటున్నాయి.

పోలీసులకు ఫిర్యాదు చేసినా..

బెల్ట్‌షాపుల విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు స్పందించడంలేదు. గతంలో రహస్యంగా వచ్చి మామూళ్లు తీసుకుని పోతుండేవారని తెలిసింది. గత కొన్ని నెలలుగా బెల్ట్‌షాపుల నిర్వాహకులే నేరుగా పోలీసుల వద్దకెళ్లి మామూళ్లు ముట్టజెప్పి వస్తున్నట్లు సమాచారం. ఎవరైనా ఫిర్యాదు చేసినా పోలీసులు నేరుగా బెల్ట్‌షాపుల నిర్వాహకులకే దాడులకు వస్తున్నామంటూ సమాచారం ఇస్తున్నారు. ముందస్తు సమాచారంతో బెల్ట్‌దుకాణాల నిర్వాహకులు జాగ్రత్త పడిపోతున్నారు. పోలీసులు వచ్చి దాడి చేసినట్లు నటించి మరికాస్త పుచ్చుకుని వెళ్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో బెల్ట్‌షాపులు పోలీసుల కనుసన్నల్లోనే నిర్వహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు మండలంలో మద్యం బెల్ట్ దుకాణాలపై డేగకన్ను వేయాల్సి ఉంది.

మంత్రికి వినతి

నెల్లూరుసిటీ: స్థానిక ఆరో డివిజన్ పరిధిలో సమస్యలు పరిష్కరించాలని బిజెవైఎం నగర ఉపాధ్యక్షుడు కొప్పవరపు సుధాకర్‌శెట్టి మంత్రి నారాయణను కోరారు. మంత్రి నారాయణ ఆదివారం నగరంలోని పప్పుల వీధి పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా సుధాకర్‌శెట్టి మంత్రిని కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పార్కు ప్రాంగణంలోని వాటర్ ట్యాంకునకు మరమ్మతులు చేయించేందుకు కృషిచేయాలని కోరారు. అదేవిధంగా ప్రహరీ నిర్మించాలని కోరారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజి పనులు చేస్తున్నారని, అయితే తవ్విన తర్వాత సక్రమంగా గుంతలను పూడ్చడంలేదని మంత్రికి ఫిర్యాదు చేశారు. వీధి దీపాలు కూడా వెలగడం లేదని ఆయన మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు, మాజీ కార్పొరేటర్ ఆర్‌కెటి శేషయ్య పాల్గొన్నారు.



మంత్రితో మాట్లాడుతున్న సుధాకర్‌శెట్టి

క్రైం కార్నర్

సోమవారం 1 జనవరి 2018



తల లేని మొండెం

రైలు కింద పడి వ్యక్తి మృతి

గూడూరురూరల్ : రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గూడూరు-తిరుపతి రైలు మార్గంలో గాంధీనగర్ సమీపాన ఆదివారం జరిగింది. మృతుడి వయసు 45 నుంచి వయసు ఉంటుంది. రైలు పట్టాల పక్కనే మొండెం ఉంది. తల చుట్టుపక్కల ఎక్కడా కన్పించలేదు. మృతుడి ఒంటిపై రోజ్ కలర్ షర్ట్ , గడుల లుంగీ, నల్లరంగు నిక్కర్ ఉన్నట్లు తెలిపారు. మృతుడికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు లభించలేదు. దాంతో ఈ మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంక్ రుణం పేరిట టోకరా

నిందితుడు అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సిఐ సుబ్బారావు

ప్రజాశక్తి - గూడూరు

బ్యాంక్ రుణాలపేరిట మహిళలను మోసగిస్తున్న వ్యక్తిని ఆదివారం గూడూరు పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సిఐ సుబ్బారావు విలేకరులకు వివరాలు వెల్లడించారు. దొరవారిసత్రం మండలం పరిధిలోని ముచ్చలగుంట గ్రామానికి చెందిన నెల్లూరు సునీల్‌కుమార్ ప్రస్తుతం గూడూరు గాంధీనగర్‌లో నివాసం ఉంటున్నాడు. తాను మీడియా ప్రతినిధి నంటూ పలువురిని మోసం చేశాడు. పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో ఉన్న ఓ ఆసుపత్రిలో స్వీపర్స్ ఇన్‌ఛార్జిగా ఉంటూ అక్కడ ఓ మహిళను మోసం చేశాడు. ఆ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ మహిళ బ్యాంక్ రుణానికి దరఖాస్తు చేసుకుంది. ఈ విషయం తెలుసుకుని ఆమె ఫోన్ నంబరు, బ్యాంక్ ఖాతా నంబరు సేకరించాడు. ఆమెకు తెలియకుండా ఆమె భర్త పొలాల వెంకటేశ్వర్లుకు ఫోన్ చేసి మీకు 2 లక్షల బ్యాంక్ రుణం మంజూరైందని ఒక్కరోజు గడువులో తాము చెప్పిన ఖాతాకు 15 వేలు జమ చేయాలని కోరాడు. బ్యాంక్ ప్రతినిధులు నిజంగా ఫోన్ చేశారని వెంకటేశ్వర్లు భావించాడు. సునీల్‌కుమార్‌కు నగదు జమ చేసేందకు బ్యాంక్ ఖాతా నంబరు అడిగారు. ఆ నగదును తన ఖాతాలో జమ చేయించుకుంటే మోసం బయటపడుతుందని మరొకరి అకౌంట్ నెంబరు ఇచ్చాడు. తాను నివాసం ఉంటున్న గాంధీనగర్ ప్రాంతంలోని పిగిలాల శేషమ్మకు మాటలు చెప్పి ఆమె ఖాతాలో వేయించాడు. ఆమె బ్యాంక్ పాస్‌బుక్, ఎటిఎం, పిన్ నంబరు సేకరించాడు. ఇది జరిగిన కొద్ది రోజులకు రుణం కోసం బ్యాంక్‌కు వెళ్ళిన వెంకటేశ్వర్లు బ్యాంకుకు వెళ్లాడు. తనకు రుణం మంజూరైందని, ఎప్పుడిస్తారంటూ బ్యాంకు అధికారులను ప్రశ్నించగా వారు అసలు మంజూరే కాలేదని సమాధానం ఇచ్చాడు. దాంతో వెంకటేశ్వర్లు అవాక్కయ్యాడు. తాను మోసపోయానని గుర్తించి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదు మేరకు ఇన్‌ఛార్జి ఎస్ఐ నరేష్ కేసు నమోదు చేసి నిందితుణ్ని అరెస్టు చేశారు.సునీల్‌కుమార్ గతంలో వెంకటాచలంలో మీడియా ప్రతినిధినంటూ మోసం చేశాడని తెలిపారు.



ట్రోఫీ అందుకుంటున్న విజేత జట్టు

హోరాహోరీగా క్రికెట్ ఫైనల్స్

ప్రజాశక్తి - గూడూరు

స్థానిక అల్లూరి ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో మూడు రోజులుగా జరుగుతున్న అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు ఆదవారం ముగిశాయి. పోటీల్లో ఎస్‌విఆర్ట్స్ , ఆదిశంకర పాలిటెక్నిక్ కళాశాలల జట్లు విజేతలుగా నిలిచాయి. డిగ్రీ కళాశాలల విభాగంలో ఎస్‌వి ఆర్ట్స్, ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలల జట్లు హోరాహోరీ తలపడ్డాయి. ఎస్‌వి ఆర్ట్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి కేవలం 142 పరుగులు మాత్రమేచేసి రన్నర్స్ స్థానంలో నిలిచింది. ఎస్వీ ఆర్ట్స్ జట్టులోని శివ 3 వికెట్లు తీసుకుని జట్టు విజయానికి దోహదపడ్డారు. 27 పరుగులు తేడాతో ఎస్వీ ఆర్ట్స్ జట్టు విన్నర్స్ స్థానాన్ని కైవశం చేసుకుంది. జూనియర్ కళాశాలల విభాగంలో ఆదిశంకర పాలిటెక్నిక్, ప్రభుత్వ పాలిటెక్నిక్ జట్లు పోటీకి దిగాయి. మొదటి బ్యాటింగ్ ఎంచుకున్న ఆదిశంకర పాలిటెక్నిక్ జట్టు 15 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ప్రభుత్వ పాలిటెక్నిక్ జట్టు 15 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి కేవలం 107 పరుగులు మాత్రమే చేసి రన్నర్స్ స్థానంలో నిలిచింది. దీంతో ఆదిశంకర పాలిటెక్నిక్ జట్టు విజేతగా నిలిచింది.

ప్రభుత్వ పాఠశాల్లోనూ వార్షికోత్సవాలు

నిధుల మంజూరుకు ప్రభుత్వం పచ్చజెండా, స్థాయిని బట్టి నిధులు

గూడూరురూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనూ వార్షికోత్సవ సంబరాలు జరిపేందుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. పాఠశాల స్థాయిని బట్టి నిధులు మంజూరు చేసేవిధంగా జిఓ విడుదల చేసింది. సర్కారు పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. మౌలిక వసతులు కల్పించేందుకు ముందడుగు వేసింది. సాధారణంగా ప్రయివేట్ పాఠశాలల్లో మాత్రమే వార్షికోత్సవాలు నిర్వహించేవారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించి గత మూడేళ్లుగా అమలు చేస్తోంది. జనవరి నుంచి వార్షికోత్సవాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఎప్పటిలాగే నిధులు మంజూరుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ఏడాది వార్షికోత్సవాల నిర్వహణకు ఎస్-ఎస్ఎ ద్వారా నిధులు మంజూరయ్యాయి. 2017-18 విద్యాసంవత్సరానికి గాను విద్యార్థుల సంఖ్య, పాఠశాల స్థాయిని బట్టి వార్షికోత్సవాల నిర్వహణకు నిధులు మంజూరు చేసింది. 50 మంది కంటే తక్కువ విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలకు రూ.800, అంతకంటే ఎక్కువ విద్యార్థులున్న పాఠశాలకు రూ.1000, వందకంటే ఎక్కువ విద్యార్థులున్న ప్రాథమికోన్నతపాఠశాలకు రూ.1500, అన్నీ ఉన్నతపాఠశాలలకు రూ.2వేలు చొప్పున నిధులు అందజేసేందుకు జిఓ విడుదల చేశారు. జిల్లాలో 2648 ప్రాథమికపాఠశాలలు, 386 ప్రాథమికోన్నత, 390 ఉన్నతపాఠశాలలున్నాయి.

విద్యార్థులకు పోటీలు

నిధులతో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విధిగా వార్షికోత్సవాన్ని నిర్వహించాలి. ముందుగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలి. గెలుపొందిన వారికి వార్షికోత్సవం రోజున బహుమతులు అందజేయాలి. వార్షికోత్సవానికి తప్పనిసరిగా గ్రామాల్లోని ప్రముఖులను, ఆయా పాఠశాలల్లో చదివిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలి. కార్యక్రమం గురించి వారికి తెలియజేసి పాఠశాల అభివృద్ధికి తగినన్ని నిధులను సమీకరించేవిధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.



ఆటలాడుతున్న విద్యార్థులు

కాళంగి ద్వారా చెరువులకు నీరు

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట నియోజకవర్గంలోని దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ మండలాల్లో చెరువులకు నీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జెడ్‌పి ఫ్లోర్‌లీడర్, జెడ్‌పిటిసి వేనాటి రామచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. ఆరో బ్రాంచ్ కాలువ కింద మూడు చెరువులకు, ఏడో బ్రాంచ్ కాలువ కింద 17 చెరువులకు, ఎనిమిదో బ్రాంచ్ కెనాల్ ద్వారా 14 చెరువులకు కాళంగిద్వారా నీరందిస్తున్నట్లు తెలిపారు. జనవరి 15వతేదీ లోపు నీరందించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. కాళంగిపై రెండు చెక్‌డ్యాంలు నిర్మించేందుకు మంత్రి నారాయణకు విన్నవించామని వివరించారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధుల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం అల్లీపురంలోని ఆయన నివాసంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. మంత్రి పి.నారాయణ నారయణ మెడికల్ కాలేజ్, మాగుంట లేవుట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. ఎంపి రాజమోహన్‌రెడ్డి పొదలకూరు రోడ్డులోని ఆయన నివాసంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. జిల్లా ప్రజలకు వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

భారత్‌కు పతకాల పంట
సెయిలింగ్‌లో విశ్వవిజేత భారత్

ప్రజాశక్తి - ముత్తుకూరు

కృష్ణపట్నం పోర్టులో ఆదివారం జరిగిన సెయిలింగ్ పోటీల్లో భారత్ విశ్వవిజేతగా నిలిచింది. కృష్ణపట్నం పోర్టులో డిసెంబర్ 27నుంచి 31వరకు జరిగిన అంతర్జాతీయ సెయిలింగ్ పోటీల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో ప్రతి ఈవెంట్‌లో భారత్ తన ప్రతిభ కనబరచింది. జూనియర్, సీనియర్ విభాగాల్లో అన్నింట ప్రతిభ కనబరచింది. ఇంటర్నేషనల్ సెయిలింగ్ పోటీ ఇంటర్నేషనల్ యూత్ సెయిలింగ్ కాంపిటీషన్ 2017ను తొలిసారిగా పోర్టులో నిర్వహించారు. నవయుగ సెయిలింగ్ అకాడమీ, తమిళనాడు సెయిలింగ్ అసోసియేషన్ యాచింగ్ అసోసియేషన్ ఆఫ్ ఎపి (యాప్) యాచింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాలు ఆసియా సెయిలింగ్ ఫెడరేషన్ మార్గనిర్దేశానుసారం కృష్ణపట్నం పోర్టులో నిర్వహించారు. ఈఅంతర్జాతీయ పోటీలను పోర్టు సెక్యూరిటీ, అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈసెయిలింగ్ పోటీలకు స్పాన్సర్స్‌గా కృష్ణపట్నం పోర్టు కంపెనీ లిమిటెడ్, లార్సన్ అండ్‌టుబ్రో కన్‌స్ట్రక్షన్, ఐఒసిఎల లిమిటెడ్, సిపోర్ట్ కార్గో లాజిస్టిక్స్ ప్రయివేట్ లిమిటెడ్, ఈక్వినాక్స్ మారనెటెక్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ వ్యవహరించింది. టీటీ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్ మద్దతునిచ్చిందని నిర్వాహకులు తెలిపారు.మొదటి బహుమతి గోల్డ్ మెడల్, రెండో బహుమతి సిల్వర్ మెడల్, మూడో బహుమతి బ్రాంజ్ మెడల్స్‌ను అందజేశారు. జూనియర్ విభాగమైన గ్రీన్ విభాగంలో భారత్‌కు చెందిన సచిన్, విశ్వనాథ్, ఆనంద్‌లు మొదటి, రెండవ, తృతీయ స్థానాల్లో గెలుపొందారు. సీనియర్ విభాగమైన ఆప్టిమిస్ట్ విభాగంలో ఇండోనేషియాకు చెందిన రమధన్ టిట్టూ మొదటి స్థానంలో గెలుపొందారు. స్విర్జర్లాండ్‌కు చెందిన అలెగ్జాండర్ బైదిన్ రెండస్థానంలోను, తృతీయస్థానంలో ఇండియాకు చెందిన ఇరా దుర్గాప్రసాద్‌లు గెలుపొందారు. 420(డబుల్స్) విభాగంలో భారత్‌కు చెందిన అనిన్యచౌహాన్, విష్ణుసుజేష్‌లు మొదటిస్థానంలో గెలుపొందారు. ద్వితీయ స్థానంలోభారత్‌కు చెందిన భరత్, అభిషేక్ పాండ్యేలు ద్వితీయ స్థానంలో గెలుపొందారు. తృతీయస్థానంలో భారత్‌కుచెందిన పునీత్‌కుమార్ సాహా, అమిత్ సాహాలు గెలుపొందారు. ఈవిభాగంలో మూడు స్థానాల్లో భారత్ సెయిలర్‌లు గెలుపొందారు. లేజర్ రేడియల్ విభాగంలో భారత్‌కు చెందిన విష్ణు శ్రావణన్ మొదటిస్థానంలో గెలుపొందాడు. ద్వితీయ స్థానంలో కెనడాకు చెందిన టటీ స్టీఫెనుక్ గెలుపొందాడు. తృతీయస్థానంలో భారత్‌కు చెందిన గోవింద్‌బైరాగి గెలుపొందారు.లేజర్ 4.7 విభాగంలో భారత్‌కు చెందిన హర్షిత టోమర్ మొదటిస్థానంలో గెలుపొందింది. ద్వితీయస్థానంలో ఇండోనేషియాకు చెందిన శ్యామ్ సువర్ధీ, తృతీయస్థానంలో ఇండియాకు చెందిన చిత్రిష్‌లు గెలుపొందారు. సెయిలర్‌లకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ బోట్స్‌ను భారీగా మొహరించాయి. గెలుపొందిన వారికి యాటింగ్ అసోసియేష్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ అసూల్ ఆనంద్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సెయిలింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ అజయ్ నారాయణ, కృష్ణపట్నం కోస్ట్‌గార్డ్ స్టేషన్ కమాండెంట్ అమీత్ ఉనియాల్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రమణయ్య, తమిళనాడు సెయిలింగ్ అసోసియేషన్ సెక్రటరీ అశోక్ టక్కర్, పోర్టు కెప్టెన్ ప్రతీప్ గౌర్, వివిధ దేశ ప్రతినిధులు, పాల్గొన్నారు.

పేద ఇంటి కల సాకారానికి కృషి :టిడిపి

ఫిబ్రవరి 2న గృహ ప్రవేశాలు ..టిడిపి నేత టి. అనురాధ



మాట్లాడుతున్న టిడిపి నాయకురాలు అనురాధ

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

పేదల సొంత ఇంటికల నెరవేరుతోందని, ముఖ్యమంత్రి ఎన్, చంద్రబాబునాయుడు, మంత్రి పి. నారాయణ ఇందుకోసం నిరంతరం కృషిచేస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తాళ్లపాక అనురాధ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్‌టిఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఆమె నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పేదలందరికీ సొంత ఇంటి కల త్వరలో నెరవేరనుందన్నారు. గత ప్రభుత్వాలు నాసిరకంగా గృహనిర్మాణాలు చేపట్టాయని, ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేకుండా పోయిందన్నారు. తమ ప్రభుత్వం రాష్ట్ర వ్యాపితంగా పక్కా ఇళ్లను పటిష్టంగా నిర్మాణం చేపడుతుందన్నారు. ఫిబ్రవరి 2న ముఖ్యమంత్రి అందజేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలోనూ పేదలకు పించన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లు, ఇంటి స్థలాలు ఇవ్వడానికి కృషిచేస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినా ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందన్నారు. రైతుల రుణమాఫీ నుంచి పొదుపు సంఘాల రుణాల మాఫీ చేశారన్నారు. నదులు అనుసంధానం విషయంలోనూ పట్టిసీమ తీసుకొచ్చిన రాయలసీమను రత్నాలసీమ చేయడానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రతిపక్ష పార్టీల విమర్శలను ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. ఒక్క చంద్రబాబునాయుడు మాత్రమే ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలరన్నారు. నగరంలో అనేక అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన ఘనత టిడిపి ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. మహిళా సాధికారిత కోసం తమ వంతు కృషిచేస్తానన్నారు. జిల్లా ప్రజలను, అదికారులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్లు, తెలుగు మహిళా నాయకులు పాల్గొన్నారు.


నయనోత్సవమై వచ్చే..నవ వసంతం

మొదటిపేజీ తరువాయి

మారుమోగాయి. యువత కేరింతలు కొడుతూ ఉత్సహంగా తిరిగాయి. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. అన్ని కళాశాలల్లోనూ, యువత నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. భారీ ఎత్తున బాణసంచా పేల్చారు. గతేడాది పడిన బాధలు ఈ సంవత్సరం పడకూడదని కోరుకున్నారు. ప్రధానంగా రైతులు సంతోషంగా లేరు. గతేడాది సోమశిలలో నీరు వచ్చినా తొలిపంటకే సరిపోయే పరిస్థితులున్నాయి. రెండో పంట ప్రశ్నార్థకంగా మారింది. ఇక పరిశ్రమలు వస్తున్నాయి. లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ప్రభుత్వం ప్రతేడాది చెబుతూనే ఉంది. జిల్లాలోని యువతకు ఉద్యోగం వచ్చింది లేదు. నిరుద్యోగ భృతి కల్పిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఆ చర్యలూ చేపట్టలేదు. ఈ ఏడాదైనా తమకు ఉద్యోగమో, ఉపాధో దొరుకుందని యువత ఆశపడుతుంది. గతేడాది ఆశించిన స్థాయిలో వర్షాలు పడలేదు. ఈ ఏడాది ఆ ప్రభావం ప్రధానంగా రైతాంగం, తాగునీటిపైనే పడే అవకాశం ఉంది. దాంతో ఏలా బయటపడాలో ఆందోళన అటు అధికారులు, ఇటు రైతుల్లో కన్పిస్తోంది. జిఎస్‌టి వచ్చిన తరువాత ధరలు ఆకాశానంటుతున్నాయి. కూరగాయాల ధరలపై నియంత్రణ లేదు. ఇతర వస్తువులు సైతం భారీగా పెరిగిపోయాయి. విద్యా, ఆరోగ్య విషయంలో విషమ పరిస్థితి నెలకొంది. మందుల ధరలు 25 శాతం పెరిగాయి. ఇతర అన్ని వస్తువుల ధరలు ఆకాశానంటుతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త ఏడాదిలోనైనా ఈ ప్రభుత్వాలు పేద ప్రజల గురించి పట్టించుకోవాలని కోరుతున్నారు.

వెండి తెర





అర్చన : హలో
లీలామహల్ : ఎం.సి.ఎ,హలో
ఎస్-2 : స్క్రీన్ 1 : ఎం.సి.ఎ, హలో
స్క్రీన్ 2 : హలో




స్కీన్ 3 : టైగర్ జిందహై
ది సినిమా -స్క్రీన్ 1 టైగర్ జిందహై **స్కీన్2** ఎం.సి.ఎ.
స్కీన్ 3 :హలో
స్క్రీన్ 4 : , ఎం.సి.ఎ,
స్క్రీన్ 5 హలో
నర్తకి, **ఆక్సిజన్**
సిరి– స్క్రీన్ 1,ఒక్కక్షణం
: సిరి స్క్రీన్–2హలో
వినాయక: **స్పైడర్** కొత్తహోలు: అడవిరాముడు **గూడూరు : సంగం-** రాజాది గ్రేట్ **సుందర మహల్-:** పైసా వసూల్, శ్రీనివాసతేజ : వివేకం, **వి.సినిమాస్:** బాహుబలి, ఫాస్ట్అండ్ ఫ్యూరీయస్ 8, **కావలి: లత - రాజుగారి గదిమానస: స్పైడర్, స్రవంతి –** జై లవకుశ, వెంకటేశ్వర : రాజాది గ్రేట్
ఆత్మకూరు: రామకృష్ణ- జవాన్ బావుడు శ్రీనివాస: జవాన్ రాధ, **బుచ్చిరెడ్డిపాళెం: రాజ్ కిషోర్-**



చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్ కోడి రూ.98
లేయర్ : కోడి రూ. 56
బ్రాయిలర్ చికెన్: రూ.160
స్కిన్‌లెస్ చికెన్: రూ.188
లేయర్ మాంసం 95


రైతుబజారులో కూరగాయల ధరలు (నిన్నటివి)

టమోటాలు	రూ.10.00
వంకాయలు	రూ.20.00
పచ్చిమిర్చి	రూ.20.00
ఉర్లగడ్డలు	రూ.20.00
క్యాబేజీ	రూ.20.00
క్యారెట్	రూ.50.00
బెండకాయలు	రూ.30.00
అల్లం	రూ.40.00
ఎర్రగడ్డలు	రూ.40.00
కాకరకాయలు	రూ.25.00
దొండకాయలు	రూ.20.00
చేమగడ్డలు	రూ.30.00
బీరకాయలు	రూ.40.00
దోసకాయలు	రూ.20.00
మామిడి కాయలు	రూ.120.00
అరటికాయలు	రూ.4.00
పందిరి చిక్కుళ్లు	రూ.35.00
గోరుచిక్కుళ్లు	రూ.25.00
బీట్రూట్	రూ.20.00
క్యాలీఫ్లవర్	రూ.20.00

బంగారం ధరలు

గ్రాము ధర: రూ.2,737
సవర ధర: రూ. 21,896
వెండి గ్రాము ధర:39.72
వెండి కిలో రూ.39,720





నిమ్మ మార్కెట్ ధరలు

గూడూరు: పెద్దవి రూ.2200, చిన్నవి రూ.1000
పొదలకూరు: పెద్దవి: రూ. 1800, సన్నవి రూ.900,

పార్కుల అభివృద్ధికి కృషి



ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

నగరంలో ఉన్న 18 పార్కులను మార్చి 2018కు అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకొస్తామని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఆదివారం నగరంలోని పార్కులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రంగనాయకుల పేటలోని వృద్ధ కళాకారుడు, నంది అవార్డుల గ్రహీత జానకిరాంను కలిసి, ప్రభుత్వం నిర్మించే ఇంటిని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ స్థలాలు కేటాయించిన 120 పార్కులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. వాకింగ్ ట్రాక్, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పార్కుల సంరక్షణకు నగర పాలక సంస్థ నిధులిచ్చి, స్థానికులు సహకరించాలని కోరారు. స్వతంత్ర పార్కు పురాతనమైనదని, దయనీయ స్థితిలో ఉన్న పార్కులో మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ అలీంబాషా, అడిషనల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, నగర మేయర్ అబ్దుల్ అజీజ్, కార్పొరేటర్లు మామిడాల మధు, భువనేశ్వర ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

జిల్లా కలెక్టరు ముత్యాలరాజు ఆదివారం ఒక ప్రకటన ద్వారా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2017లో వివిధ పథకాల్లో ప్రజల భాగస్వామ్యం ఆమూల్యమైందని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరంలో వేగంగా అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. తనను కలిసేందుకు వచ్చే సందర్శకులు పూలమాలలు, పుష్పగుచ్ఛా లు, పండ్లను తీసుకురావొద్దని ప్రకటన ద్వారా కోరారు.



రాజా యాదవ్‌ను సన్మానిస్తున్న కార్యకర్తలు

జనసేన కార్యకర్తల సమావేశం

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

నగరంలోని 32,33 డివిజన్ల కార్యకర్తల సమావేశం స్థానిక వెంగళ్‌రావు నగర్ ట్రైలర్స్ కాలనీలో జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు రాజా యాదవ్ మాట్లాడుతూ ప్రజాసమస్యలపై పవన్‌కళ్యాణ్ చేస్తున్న పోరాట స్ఫూర్తితో ఏర్పడిన పార్టీ జనసేన అని తెలిపారు. ఫాతిమా కళాశాల విద్యార్థులకు న్యాయం చేసిన నిజమైన నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. అనంతరం రాజాయాదవ్‌ను ఘన సన్మానం జరిగింది. కార్యక్రమంలో కార్యకర్తలు ఆషిక్, షాకీర్, జహంగీర్, కమ్రుద్దీన్, ఆనంద్ గౌడ్, నాగరత్నం, లావణ్య, గీత పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా డ్రైయినేజీ పనులు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

ఎల్ అండ్ టి సంస్థ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నియమాలకు విరుద్ధంగా జరుగుతాన్నాయని రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. మన ఎంఎల్‌ఎ - మన ఇంటికి ప్రజాబాట కార్యక్రమం ఆదివారం మాగుంట లే అవుట్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న పనులతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యపై కాంట్రాక్టర్‌ను అడిగితే తమతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని అక్కడ ప్రజ లు ఎంఎల్‌ఎకు తెలిపారు. దీనిపై స్పందించిన ఎంఎల్‌ఎ అక్కడి జరుగుతున్న పనులు ఆపించి అధికారుల్ని, కాంట్రా క్టర్‌ను నిలదీశారు. ప్రజల ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలతో దురుసుగా ప్రవర్తించే కాంట్రాక్టర్‌ను తాను ఉపేక్షించనని ఆగ్రహం వ్యక్తం చేశారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కోటంరెడ్డి

నిరాశ్రయులకు ప్రత్యామ్నాయం చూపాలి

- నగర ఎంఎల్‌ఎ అనిల్‌కుమార్ యాదవ్

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

సాలుచింతల ప్రాంతంలో ఇళ్లు కూల్చేయడంతో నిరాశ్రయులైన వారికి వెంటనే ప్రత్నామ్నాయం చూపాలని నగర ఎంఎల్‌ఎ అనిల్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం సాలు చింతల ప్రాంతంలో ఇళ్లు కోల్పోయిన వారిని స్థానిక కార్పొరేటర్‌తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం, పండుగలు వస్తున్నాయని ప్రజలు సంతోషంగా ఉన్నారని, సాలుచింతల ప్రాంత ప్రజలు ఇళ్లు కోల్పోయి దు:ఖంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాంత వాసులకు ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్లను కూల్చేయడం దారుణమన్నారు. ఇక్కడ వైసిపి వారు ఎక్కడ ఉండడంతో ఇళ్లను కూల్చేశారన్నారు. మంత్రి నారాయణ నెల్లూరులోనే ఉన్నారని, ఇప్పటికైనా సాలు చింతల వచ్చి వారిని పరామర్శించి వెంటనే ప్రత్యామ్నాయం చూపాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవరకొండ అశోక్, రవిచంద్ర, ప్రభాకర్, పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ అనిల్



లోగోను ఆవిష్కరిస్తున్న మంత్రి నారాయణ

లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగోను ఆదివారం మంత్రి నారాయణ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పాస్టర్ల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంల ఆ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం హానోక్, ఎఐసిఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు కలివెల ఎలీషా కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కర్రా వెంకటనాథ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టి. అనురాధ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున ఎంఎల్‌ఎ

స్వర్ణకార సంఘు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

స్థానిక చిన్న బజారు, కొరడా వీధిలో సింహపురి స్వ ర్ణకార కా ర్మిక సహ కార సం ఘం నూ తన సంవ త్సర క్యాలె ండర్లను నగ ర ఎంఎల్‌ఎ అనిల్‌కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ స్వర్ణకార సహకార సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. స్వర్ణకార సమస్యలపై గతంలో అసెంబ్లీలో మాట్లాడడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. జనవరిలో జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు పర్యటనకు వచ్చినపుడు స్వర్ణకారుల సమస్యలు, డిమాండ్ల గురించి తెలియజేస్తానన్నారు. స్వర్ణకార సంఘ గౌరవాధ్యక్షుడు రియాజ్, సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. స్వర్ణకార కార్మిక సంఘానికి తన వంతు సాయం అందిస్తానన్నారు.

కార్యక్రమంలో నాయకులు సురేష్, వేలూరు మహేష్, ఎస్ ఆర్ ఇంతియాజ్, జయకృష్ణారెడ్డి, దుష్యంత్, శంకర్, ప్రభాకర్, చంద్ర, హనుమాచారి పాల్గొన్నారు.

సిపిఎం కార్యకర్తల శ్రమదానం

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

సిపిఎం 15వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం బాలాజీ నగర్, తుమ్మలకట్ట సంఘం, చీపురుపల్లి సంఘం, నక్కలపల్లి సంఘం ప్రాంతాల్లో సిపిఎం, డివైఎఫ్ఐ, ఐద్వా కార్యకర్తలు శ్రమదానం చేశారు. సైడు కాల్వల్లో స్ప్రే మిషన్‌తో పిచికారీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆ డివిజన్ శాఖ కార్యదర్శి పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నెల్లూరు స్థాయి మారింది, పాలకుల తీరు మారలేదని విమర్శించారు. దోమల బారిన పడి ప్రజలు విషజ్వరాలు, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. కార్యక్రమంలో పెట్ల సూర్యనారాయణ, పమిడిమర్రి రామకృష్ణ, పులగుర మహేష్, శ్రీధర్, మురళి, బాబు, శ్రీను, సుబ్బమ్మ, రెహనా, కుమారమ్మ, వెంగయ్య, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



కాలువలో స్ప్రే చేస్తున్న కార్యకర్తలు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ, డిఎస్‌పి

పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

స్థానిక దర్గామిట్టలోని కెటిఎన్ కళ్యాణ మండపంలో ఆదివారం పిఆర్‌టియు(ప్రోగ్రెసివ్ రికగ్నైజ్‌డ్ టీచర్స్ యూనియన్) ఆధ్యర్యంలో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను, కరదీపిక రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం డిఎస్‌పి మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజ అభ్యున్నతికి ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదన్నారు. బిఇడి కళాశాల ప్రిన్సిపల్ రామలింగం, వసంత లక్ష్మీ ఛారిటబుల్ ట్రస్టు అధినేత వసంతలక్ష్మీ మాట్లాడారు.

కార్యక్రమంలో రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ శ్రీనివాసులు, నాగేంద్రకుమార్, రాజారెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో విజయాలు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

క్రీడా స్ఫూర్తితో జీవితంలో ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని నగర మేయర్ అబ్దుల్ అజీజ్ క్రీడాకారులకు సూచించారు. స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఎపి జూనియర్స్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ క్రికెట్ పోటీలు ఆదివారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఈ మురళికృష్ణ మెమోరియల్ టోర్నమెంట్లో తలపడనున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా నిర్వాహక కార్యదర్శి నన్నే సాహెబ్, నాయకులు షంషుద్దీన్, టోర్నమెంట్ నిర్వాహకులు అజయ్ పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న మేయర్ అబ్దుల్ అజీజ్

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం 1
జనవరి 2018





వస్తున్నా...

కాల గర్భంలో 2017 సంవత్సరం గడిచిపోయింది. నూతన సంవత్సరం 2018లోకి అడుగుపెట్టాం. జిల్లాలో నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. యువత రోడ్లపై షికారు చేసింది. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పలువురూ ఉత్సాహం బైక్‌లపై షికారు చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

అదరహో

ముగిసిన సెయిలింగ్ పోటీలు -పోటెత్తిన సందర్శకులు


ప్రజాశక్తి - ముత్తుకూరు

ఈనెల21 నుంచి 31 వరకు కృష్ణపట్నం పోర్టు సెయిలింగ్ బీచ్‌లో జరిగిన జాతీయ, అంతర్జాతీయ స్థాయి సెయిలింగ్ పోటీలు అదరహో అనిపించాయి. ఈ పోటీలను తిలకించేందుకు సందర్శకులు అధిక సంఖ్యలో వచ్చారు. పోర్టు యాజమాన్యం సందర్శకుల రాక,పోకలకు ఆటంకం కలిగించకుండా ఏర్పాట్లను చేసింది. వివిధ రాష్ట్రాలనుంచి అనేక మంది సందర్శకులు వచ్చారు. చివరి రోజు ఆదివారం కావడంతో సందర్శకుల తాకిడి ఎక్కువైంది.






కృష్ణపట్నం పోర్టులో జరుగుతున్న సెయిలింగ్ పోటీలు



పోటీలను తిలకిస్తున్న విద్యార్థులు











పోటీలకు వచ్చిన విదేశీ బాలలు



బోటులో చిన్నారి





పోటీలను తిలకిస్తున్న జనం



పోటీలను చూస్తున్న జనం

పేద విద్యార్థులకు జెవివి కానుక

చదువు కోసం దత్తతు



గిరిజన పిల్లలతో మాట్లాడుతున్న జెవివి నాయకులు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నూతన సంవత్సరం కానుకగా అందరూ పండ్లు, స్వీట్లు, బొకేలు అందించి సంతోషపడిపోతారు. ఇందుకు బిన్నంగా జెవివి నెల్లూరు రూరల్ కమిటీ ఓ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. నెల్లూరు రూరల్ మండలం కందమూరు గ్రామంలోని ఎస్‌టి కాలనీలో 90 కుటుంబాలున్నాయి. ఇందులో 25 మంది చిన్నారులు వివిధ కారణాల రీత్యా చదువుకు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో జెవివి, సర్వశిక్ష అభియాన్ అధికారులతో కలిసి ఆదివారం సాయంత్రం ఆ గ్రామాన్ని సందర్శించింది. చదువు ఒక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు, పిల్లలకు తెలియజేశారు. తాము చదువుకోడానికి పడుతోన్న ఇబ్బందులను అధికారులు, జెవివి నాయకులకు పిల్లలు తెలిపారు. చదువు కోడానికి అవకాశం కల్పిస్తే తమ పిల్లలను బడికి పంపు తామని తల్లిదండ్రులు అంగీకారం తెలిపారు. సర్వశిక్ష అభియాన్ ఎఎంఒ అమీద్ పిల్లలను సక్సెస్ స్కూల్‌కు పంపడానికి సుము ఖత వ్యక్తం చేశారు. అలా కాకున్నా నాన్ రెసిడెన్షియన్ స్కూల్ స్థానికంగా ఏర్పాటు చేసి అక్కడే చదువు చెప్పించడానికి సిద్ధమని తెలిపారు. తమ ప్రాంతంలో చదువు చెబితే చదువుకోడానికి అందరం వస్తామని చెప్పడంతో అందరిలో నూతనోత్సహం వచ్చింది. నూతన సంవత్సరం వేళ ఒక దళితవాడను ఎంపిక చేసుకొని, వారి వద్దకు అధికారులను తీసుకెళ్లి పిల్లలకు చవుదు చెప్పించడానికి జెవివి చేసిన కృషిని పలువురు అభినందించారు. బొమ్మలాట పారతీశం పిల్లలకు ఉత్సహ పరిచారు. పిల్లలకు చదువు చెప్పించడానికి దత్తతు తీసుకుంటామని జెవివి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు ఇందిరమ్మ, ప్రజారోగ్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఎంవి రమణయ్య, జెవివి రూరల్ కార్యదర్శి బద్దెపూడి శ్రీనివాసులు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పెంచలయ్య, జిల్లా జెవివి నాయకులు వేణుగోపాల్, సూర్యప్రకాష్‌రావు పాల్గొన్నారు.



గిరిజన పిల్లలతో ఆటపాట ఆడుతున్న జెవివి నాయకులు



గిరిజన పిల్లలతో జెవివి నాయకులు



అగ్గిపెట్టెలో ఉన్న బుల్లి క్యాలెండర్

కళానైపుణ్యం

అగ్గిపెట్టెలో క్యాలెండర్ రూపకల్పన



ప్రజాశక్తి - మనుబోలు

చిన్న అగ్గిపెట్టెలో పట్టేంత బుల్లి క్యాలెండర్‌ను రూపొందిచి రాము ఆచారి పలువురు ప్రశంసలు అందు కున్నారు. మనుబోలులోని యా చవరం గ్రామానికి చెందిన ఆలూరు రాము ఆచారి సూక్ష్మ కళా కారుడు. అతి చిన్న వస్తువులను తయారు చేస్తారు. జనవరి 2018 క్యాలెండర్‌ను రూపొందించారు. ఇది అగ్గిపెట్టెలో పట్టేంత 4.5 ఇంటు 3 సిఎం సైజులో తయారు చేశారు. జనవరి నుంచి డిసెంబర్ వరకు 12 పేజీల్లో రంగులతో అందంగా తీర్చిదిద్దారు. ఇందులో తిథులు, వారాలు, నక్షత్రాలు, రాహు కాలాలు, యమ గండాలు, పండుగలు, సూర్యోదయం, సూర్యాస్తమయం సందర్భాలను, పౌర్ణమి, అమా వాస్యలను సూచించారు. ఇలా క్యాలెండర్ తయారు చేయడం ఇది నాలుగో సారి అని తెలిపారు. చిన్న క్యాలెండర్ తయారు చేసిన రాము ఆచారిని పలువురు ప్రశంసించారు.



రాము ఆచారి

పర్యాటకులతో పోటెత్తిన

కోడూరు తీరం..!



బీచ్ తీరంలో పర్యాటకులు పూజలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఓవైపు ఆదివారం, మరోవైపు సంవత్సరాంతం వెరసి జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలి వచ్చిన పర్యాటకులతో మండలంలోని కోడూరు సముద్ర తీరం పోటెత్తింది. ప్రతి ఆదివారం, సెలవు రోజుల్లో కోడూరు తీరంలో సరదాగా గడిపేం దుకు ప్రజలు తరలి వస్తుంటారు. సంవత్సరాంతము, ఆదివారం రెండూ ఒకేసారి రావడమే అధిక సంఖ్యలో ప్రజలు కోడూరు సముద్ర తీరానికి వచ్చేందుకు ముఖ్య కారణం. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రజలు తరలొచ్చిన ప్రజలతో సముద్రతీరంలో పండుగ వాతావరణం నెలకొంది. అంతేకాక తీరంలో వెలసి ఉన్న శ్రీ వేళాం గణిమాత పుణ్యక్షేత్రం ప్రత్యేక ఆకర్షణ అయింది. దాంతో సంవత్సరాంతాన్ని పురస్కరించుకొని భక్తులు దైవ సన్నిధిలో గడిపేందుకు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది. కుల, మతాలకు అతీతంగా ప్రజలు శ్రీ వేళాంగణి మాత పుణ్యక్షేత్రంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని దేవుని పట్ల తమకున్న భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. దాంతో వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో అటు సముద్రతీరం, ఇటు వేళాంగణిమాత పుణ్యక్షేత్రం రద్దీగా మారింది. చలిని లెక్కచేయకుండా వేకువ జాము నుంచే సముద్రతీరానికి ప్రజల రాకపోకలు సాగాయి. ఇంటిల్లిపాదితోపాటు, బంధు మిత్రులు తీరానికి చేరుకున్నారు. ముఖ్యంగా యువత పెద్దఎత్తున తరలి వచ్చింది. ఈ సందర్భంగా తీరం వెంబడి ఆట పాటలతో ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. అనంతరం సముద్రంలో ఈత కొడుతూ కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో తమ సంతోషాన్ని పంచుకున్నారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన ప్రజలను క్రమబద్ధీకరించే విషయంలో పోలీసులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు సంభవించకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. గతంలో చోటుచేసుకున్న ప్రమాదాల దృష్ట్యా సముద్రంలో లోతుకు వెళ్లనీకుండా పోలీసులు ప్రజలను అప్రమత్తం చేశారు. చీకట్లు కమ్ముకుంటున్నా సముద్రతీరానికి ప్రజల రాకపోకలు సాగుతూనే ఉండడం గమనార్హం. ఏదేమైనా ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో ప్రజలు తరలిరావడంతో అటు సముద్రతీరం, ఇటు వేళాంగణిమాత పుణ్యక్షేత్రం కళకళలాడుతూ కనిపించాయి.




చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పర్యాటకులు



సముద్రంలో స్నానాలు చేస్తున్న పర్యాటకులు





అగ్గిపుల్లపైనా ...

ప్రజాశక్తి - ముత్తుకూరు

అగ్గిపుల్లపై నూతన సంవత్సర శుభాకాంక్షలను సూక్ష్మచిత్రకారుడు సోమా పద్మారత్నం చిత్రీకరించారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ 2018ని అతి చిన్నదైన అగ్గిపుల్లపై వాటర్‌పెయి ంట్స్‌తో వేశారు. ఈనూతన సంవత్సరంలో అందరూ బాగుం డాలని, ప్రతి విద్యార్థి సక్రమ పద్ధతుల్లో నడుచుకోవాలని కోరారు. ఇప్పటికే తాను అనేక పండుగల పర్వదినాల్లో ఆయా పండుగలకు సంబంధించిన శుభాకాంక్షలను తెలిపారు.

సోమా పద్మారత్నం

కెవ్వు 'కేకు'

న్యూ ఇయర్ హంగామా, దడపుట్టిస్తున్న ధరలు

గూడూరురూరల్ : పట్టణంలో కొత్త సంవత్సరం హంగామా ప్రారంభమైంది. 2017కు వీడ్కోలు పలుకుతూ 2018కి స్వాగతం పలికేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. అధికారులకు, రాజకీయనాయకులకు పూలబొకేలు, బహుమతులు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడం ఆనవాయితీగా వస్తోంది. డిసెంబరు 31, జనవరి ఒకటో తేదీల్లో స్వీటు, పండ్లు దుకాణాలు, బేకరీల వద్ద ప్రజలు క్యూలు కడుతుంటారు. ఆనవాయితీని వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రజలను ఆకట్టుకునేందుకు హోటళ్లు, బేకరీలు, క్యాటరింగ్ నిర్వాహకులు రకరకాల స్కీంలు ప్రకటించారు. సాధారణ రోజుల్లో ఇచ్చే ధరలకంటే తగ్గించి ఇస్తున్నారు. ఇందుకు కరపత్రాలు పంచి పెడుతున్నారు. ఈ ఆఫర్లు ఆది, సోమవారాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటాయని చెబుతున్నారు. న్యూ ఇయర్ అనగానే అంతా కేకులపై దృష్టి పెడతారు. వినియోగదారుల అభిరుచి మేరకు డిజైన్లు, వారికి నచ్చిన ఆకారంలో మార్కెట్లో కేకులు సందడి చేస్తున్నాయి. ఈ ఏడాది కేకులపై జిఎస్‌టి భారం పడింది. దాంతో కేకుల ధరలు కేక పుట్టిస్తున్నాయి.గతం కంటే ఈ ఏడాది కేకుల ధరలు పెరిగాయి. మామూలు రకం కేకు కిలో రూ.150 నుంచి రూ.200 ఉండేది. ఈ ఏడాది కేకు ధర ఆకాశాన్నటింది. కిలో కేకు ధర రూ. 250 నుంచి రూ.300 పలుకుతోంది. కూల్ కేక్ ధర అరకిలో రూ.300 నుంచి రూ.400 వరకు పలుకుతోంది. డిజైన్, మోడల్‌ను బట్టి రూ.1500 నుంచి రూ.3వేలు వరకు వసూలు చేస్తున్నారు. కేకులు మూడు కిలోల పైన ఉంటున్నాయి. గతేడాది కంటే ఈ ఏడాది పదిశాతం నష్టాల్లో వ్యాపారం జరుగుతోందని వ్యాపారులు చెబుతున్నారు.

బహుమతులు సిద్ధం

శుభాకాంక్షలు తెలిపేందుకు రకరకాల పూలబొకేలు, బొమ్మలు, కేకులు, పండ్లు సిద్ధంగా ఉన్నాయి. కొనుగోలుదారులను ఆకర్షించేందుకు వ్యాపారులు రకరకాల గిఫ్ట్ ఆర్టికల్స్‌ను వినూత్నంగా తయారుచేసి సిద్ధంగా ఉంచారు. పూలు, పండ్లు ధరలు ఆకాశాన్నంటాయి. పండ్ల ధరలు మండిపోతున్నాయి. న్యూ ఇయర్ పేరిట వ్యాపారులు మరింత దోపిడీకి తెరలేపారు. సిమ్లా ఆపిల్ ఒకటి రూ.30 చొప్పున విక్రయిస్తున్నారు. అదేవిధంగా దానిమ్మ కాయలు జత రూ.50కి అమ్ముతున్నారు. గులాబీ చెండ్లు ఒకటి రూ.15కు విక్రయిస్తున్నారు. పూలదండల ధరలు చుక్కలంటుతున్నాయి. ఒక్కో పూలదండ రూ.400 నుంచి రూ.500 విక్రయిస్తున్నారు. పై వారిని ప్రసన్నం చేసుకునేందుకు ఇక తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరలైనా వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు.



కళకళలాడుతున్న బేకరి


స్వీట్లు విక్రయాల కోసం ప్రత్యేక ఏర్పాటు


ఆర్థిక సాయం అందజేస్తున్న గీత కార్మిక సంఘం నాయకులు

గీత కార్మికుడికి ఆర్థికసాయం

ప్రజాశక్తి -కోట

కోట మండలం వీరారెడ్డిసత్రం కాలనీకి చెందిన నాశిన కృష్ణయ్య అనే కల్లుగీత కార్మికుడు చెట్టుమీద నుంచి పడి గాయపడ్డాడు. ఆయన పనులకు వెళ్లలేక ఇంట్లోనే ఉంటున్నాడు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం దీంతో చెయ్యి విరిగి ఇంటిలోనే ఉండగా వైద్య ఖర్చుల నిమిత్తం కల్లుగీత కార్మికుల సంఘం నెల్లూరు వారు 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోసూరు గోవింద గౌడ్, స్థానిక కల్లుగీత సంఘం నాయకులు మల్లిఖార్జున్‌రావ్ ఉన్నారు.


క్యాలెండరు ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

క్యాలెండరు ఆవిష్కరణ

ప్రజాశక్తి -కోట

కోట మండలం విద్యానగర్‌లో ఆదివారం యుటిఎఫ్ డైరీ, పాకెట్ క్యాలెండరును ఆవిష్కరించారు. ఆ ఉపాధ్యాయ సంఘం సీనియర్ నాయకులు జనార్దన్ పాల్గొని క్యాలెండరును ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నుమాయిష్, గౌరవాధ్యక్షుడు జీవి రమణారెడ్డి, అధ్యక్షుడు రంతుల్లా, ప్రధాన కార్యదర్శి పి. పేరారెడ్డి, సహధ్యక్షుడు మనోహన్, కోశాధికాసి సిహెచ్ సిద్దేశ్వరరావ్, మండల ఆడిటర్ సుధాకర్, కార్యదర్శి కోటేశ్వరరావ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఫలసరుకులు పంపిణీ



గూడూరు: స్థానిక మదర్‌థెరిసా సంస్థ ఆధ్వర్యాన వృద్ధులు, వికలాంగులకు ఆదివారం నెలకు సరిపడా ఫలస రుకులు అందజేశారు. స్థానిక జిఎస్‌రాయులు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 25 మంది నిరాదరణకు గురైన వృద్ధులు వికలాంగులకు సరుకులను అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ ఇజ్రాయేల్‌కుమార్ మాట్లాడుతూ నిరాదరణకు గురైన వృద్ధులను ఆదుకునేందుకు ప్రతినెల క్రమం తప్పకుండా ఫల సరుకులను అందించడం అభినందనీయమన్నారు. మదర్‌థెరిసాను స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. అందుకు తన సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ధర్మరాజస్వామి ఆలయ కమిటీ సభ్యులు నూనె వాసు, సంస్థ అధ్యక్షురాలు శానంపూడి వెంకటలక్ష్మీ, సభ్యులు పల్లం వెంకటేశ్వర్లు, గీత, సుజాత పాల్గొన్నారు.


ఆహారపొట్లాలు అందజేస్తున్న సంస్థ సభ్యులు

ఆహార పొట్లాలు అందజేత

గూడూరు: స్థానిక మహమ్మద్ పక్రుద్దీన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన ఆదివారం పేదలకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. పట్టణంలోని పాతబస్టాండ్, ఫైర్ ఆఫీస్, చర్చివీధిలలో రోడ్డు మార్జిన్‌లో ఉంటున్న నిరాశ్రయ పేదలకు భోజన ప్యాకెట్లు, నీళ్ళ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు మగ్దుం మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా భవిషత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. గతంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు అమృద్దీన్, సయ్యద్ షన్, ఆసిఫ్, జావీద్ అలి, రఫియా పాల్గొన్నారు.

రేపటి నుంచి జన్మభూమి

వెంకటగిరిరూరల్/వెంకటగిరి: జన్మభూమి– మా ఊరు కార్యక్రమం మంగళవారం నుంచి జరుగుతుందని ఎంపిడిఒ నాగమణి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 5విడత జన్మభూమి 11వతేదీ వరకు జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జరిగిన అభివృద్ధి పనులు, జరగాల్సిన పనులు నమోదు చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి రామచంద్రారెడ్డి, ఎంపిపి నక్కల మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో..

జన్మభూమి– మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ నరేంద్రకుమార్ తెలిపారు.రెండో తేదీ నుంచి 11వతేది వరకు వార్డుల్లో సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు. 12సంక్షేమ పథకాలపై ప్రజల వద్ద నుంచి స్పందన పరిశీలిస్తామన్నారు.

వృద్ధుల మధ్య నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - గూడూరు

వృద్ధుల మధ్య నూతన సంవత్సర వేడుకలు జెవివి జరపడం అభినందనీయమని గూడూరు పట్టణ సిఐ టివి సుబ్బారావు పేర్కొన్నారు. జెవివి ఆధ్వర్యాన శ్యామూల్, రామ్మోహన్‌ల దాతృత్వంతో సాయిరాం చారిటీస్‌లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వృద్ధుల చేత కేక్ కట్ చేయించారు. అనంతరం సిఐ వారికి దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డల అభిమానానికి దూరమై అనాధలుగా ఆశ్రమంలో బ్రతుకుతున్న వృద్ధులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి సంతోష పెట్టడం గొప్ప కార్యక్రమంగా పేర్కొన్నారు. వారికెప్పుడు జెవివి తోడుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మనపాటి రవీంద్ర బాబు , జెవివి అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, నాగరాజు, రామ్మోహన్, చెంచు నారాయణ, ఇబ్రహీం, మహిధర్, గోపి, వెంకట్, సాయికిరణ్, జగదీష్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


దుప్పట్లు అందజేస్తున్న సిఐ సుబ్బారావు

ఆలయ అభివృద్ధికి కృషి

వెంకటగిరి: పెంచలకోన దేవస్థాన అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. ఆదివారం దేవస్థాన నూతన క్యాలెండరును ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదేవస్థానాన్ని గ్రూప్1 దేవస్థానంగా మార్చినట్లు తెలిపారు. పెంచలకోనకు చేరుకునేందుకు రోడ్డు మార్గానికి హైవే అవడంతో భక్తుల రద్దీ పెరిగిందన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ, మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారద, వైస్ చైర్మన్ బీరం రాజేశ్వరరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎంనాయకులు

మహాసభలను విజయవంతం చేయరూ..

ప్రజాశక్తి - విడవలూరు

జనవరి 6, 7 తేదీల్లో విడవలూరు గ్రామంలో జరిగే సిపిఎం జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని ఎల్లాయ పాళెం సిపిఎం కార్యదర్శి భూలోకం కాంతా రావు కోరారు. ఆదివారం ఆయన ఎల్లాయ పాళెంలోని ముస్లిం కాలనీలో పర్యటించారు. ముస్లిం, మైనారిటీలకు, పేద ప్రజలకు సిపిఎం అండగా ఉంటుందన్నారు. రాజమ ండ్రిలో మౌజమ్ హత్యను తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. ఈ ప్రాంతం నుంచి ప్రజలు మహాసభలకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వడ్లపూడి నర్సయ్య, డివైఎఫ్ఐ నాయకులు భూలోకం ఆశోక్, మంగమ్మ, రమణమ్మ పాల్గొన్నారు.

దుగరాజుపట్నం పోర్టుకు భూసేకరణ అనుమతిలివ్వాలి

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

దుగరాజుపట్న పోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణకు అనుమతులు ఇవ్వకుండా కేంద్రంపై నిందలు వేయడం టిడిపి నాయకులకు సరికాదని బిజెపి రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక బిజెపి కార్యాలయం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పోర్టుకు కేంద్రం అనుమతులు కోరుతూ పార్లమెంట్‌లో తీర్మానం చేసిందన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించేందుకే గూడూరులో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా చేశామన్నారు. రామాయపట్నం పోర్టు కోసం ఎప్పటి నుంచో బిజెపి కృషి చేస్తుందన్నారు. ఈ పోర్టుల సాధన కోసం పోరాటాలు సాగిస్తామన్నారు. కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం వేల ఎకరాలు భూములు తీసుకుని వ్యాపారాలు చేస్తున్నాయన్నారు.

ఆపోర్టు యాజమాన్యం బిజెపి కార్యకర్తలను బెదిరిస్తే భయపడమన్నారు. పోర్టులో ఏం జరుగుతుందో అధికారులు పరిశీలించకపోవడం దారుణమన్నారు. పోర్టు ప్రాంతంలో కాలుష్యం వల్ల ఎంతో మంది మరణించారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కాలిన మీటర్లు..?

ప్రజాశక్తి - కావలి

రూరల్ మండలంలో అధికారి భాగస్వామ్యంతో నడుస్తున్న రొయ్యలగుంటలకు చెందిన విద్యుత్ మీటర్లు అకస్మాత్తుగా కాలిపోయాయి.కొత్తమీటర్లు బిగిస్తున్నట్లు సమాచారం. ఈమీటర్లలో లక్షలాది రూపాయల బిల్లులు రావాల్సి ఉంది. కాలిన మీటర్లు బిగించి కొత్త వాటిలో గోల్‌మాల్ జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ బాగోతంపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు విచారణ చేయాల్సిన అవసరం ఉందని రైతులు చర్చించుకుంటున్నారు.

ఎపి మహిళా సమాఖ్య మహాసభ

ప్రజాశక్తి - కావలి

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు) మహాసభ కావలి సిపిఐ పార్టీ ఆఫీసులో జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్.ఉమ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిక.వినోదిని మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న హింసలు, దాడులు, వేధింపులు అరికట్టాలన్నారు. సరైన చట్టాలు వచ్చినప్పటికి అవి అమలులో నీరుగారుతున్నాయన్నారు. ప్రసారమాధ్యమాల్లో ఆడవారిని అశ్లీలంగా చూపిస్తున్న కార్పొరేట్ సంస్థలను అదుపు చేయాలన్నారు. 20 సంవత్సరాల నుండి మహిళలు పోరాడుతున్న మహిళాబిల్లును నీరుగారుస్తున్నారన్నారు., ప్రభుత్వాలు వెంటనే మహిళాబిల్లును అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఎం.విజయ మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల వారికి రక్షణ కరువైందన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు మహిళల హక్కులను కాపాడాలన్నారు. డి.సత్యం మాట్లాడుతూ దేశంలో అనేకచోట్ల మహిళలపై అనేక దాడులు జరుగుతున్నాయన్నారు. నిర్భయ చట్టాలు వచ్చినప్పటికి మన వ్యవస్థ, ప్రభుత్వం చట్టాన్ని అమలుపరచడంలో విఫలమవుతున్నాయన్నారు. మహిళలను కాపాడే బాధ్యత ప్రభుత్వాలకు, వ్యవస్థకు, మహిళాసంఘాలు సక్రమంగా పనిచేయాలన్నారు. అనంతరం 10 మందితో నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా నయామి, కార్యదర్శిగా వి.యానాదమ్మ, వి.శ్రీలక్ష్మి, కోశాధికారి, టి.జాలమ్మలు ఎన్నికయ్యారు. ఎం.విజయ్ణ ఎన్నికయ్యారు.

కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి డి.సత్యం పాల్గొన్నారు.

బ్యారేజీ నిర్మాణం పూర్తయ్యేనా ?

ప్రజాశక్తి-సంగం

సంగం ఆనకట్ట వద్ద ప్రతి ఏటా ఇసుక బస్తాల ఏర్పాటుతో రూ. లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. సాగునీటి సరఫరా చేసేందుకు వీటిని ఏర్పాటు చేయాల్సి వస్తోంది. సోమశిల జలాశయం నుంచి జిల్లాలోని పెన్నార్ డెల్టా ఆయకట్టుకు నీటి


ట్రాక్టర్‌తో ఇసుక బస్తాలు తరలిస్తున్న దృశ్యం

సరఫరా సంగం ఆనకట్ట నుంచే ప్రధానంగా సాగాల్సి ఉంది. సంగం ఆనకట్ట నుంచి కావలి కాలువ, కనిగిరి రిజర్వాయర్, కనుపూరు కాలువ, దువ్వూరు కాలువ, నెల్లూరు చెరువు కాలువ, లెఫ్ట్ అండర్ స్లూయిస్ కాలువల ద్వారా నీటి సరఫరా జరుగుతుంది. అనంతరం అక్కడి నుంచి వివిధ చెరువులకు నీటి పంపిణీ జరగాల్సి ఉంది. అయితే ఆనకట్ట నుంచి ఈ కాలువలకు నీటి సరఫరా జరగాలంటే ఇసుక బస్తాలు వేయాల్సిందే.


ఆనకట్టపై ఇసుక బస్తాలు వేసిన దృశ్యం

దశాబ్దానికి పైగా ఇదే పరిస్థితి. ఇసుక బస్తాల ఏర్పాటుకు ప్రతి ఏటా రూ. లక్షల వ్యయం అవుతోంది. ఇరిగేషన్ శాఖ అధికారులు సాగునీటి సరఫరాను పరిశీలించి ఇసుక బస్తాలు వేయించాల్సి వస్తోంది. మధ్యలో తుపాన్లు, వర్షాలు కురిస్తే ఇసుక బస్తాలు కొట్టుకుని పోవడం, మళ్లీ ఇసుక బస్తాలు వేయడం సర్వసాధారణంగా మారిపోయింది. ఈ ఏడాది ఇసుక బస్తాల ఏర్పాటుకు రూ. 24 లక్షలు ఖర్చయినట్లు అధికారిక సమాచారం.గతేడాది ఇసుక బస్తాల ఏర్పాటుకు రూ. 30 లక్షల దాకా ఖర్చయింది. ప్రస్తుతం 1,30,000 ఇసుక బస్తాలు ఏర్పాటు చేశారు. బస్తాలు వేసిన ప్రాంతాల్లో లీకులు ఏర్పడి కొన్ని వృథాగా పెన్నానదిలోకి వెళుతున్నాయి. సాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. కావలి, కనుపూరు కాలువలు, కనిగిరి రిజర్వాయర్లకు నీటి సరఫరా సక్రమంగా లేదు. సుమారు ఆనకట్ట పరిధిలో అయిదు లక్షల ఎకరాల దాకా అధికారిక, అనధికారిక ఆయకట్టు ఉంది.

సమస్య తీరుతుందా...

పెన్నార్ డెల్టా పరిధిలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారంగా ఇక్కడ బ్యారేజిని నిర్మించాలని తలపెట్టారు. అయితే బ్యారేజి నిర్మాణం ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కి అన్న చందంగా తయారైంది. అనేక అడ్డంకులు ఎదుర్కొంటోంది. ఇప్పటిదాకా నిర్మాణ వ్యయం పెరగడంతో కాంట్రాక్టర్లు ఇప్పటికే ముగ్గురు మారారు. దీనికి తోడు పెన్నానదికి వరదలు వచ్చిన సమయంలో నిర్మాణ పనులు ఆగిపోతున్నాయి. ఏడాదిలో సుమారు ఆరునెలల పాటు మాత్రమే పనులు నిరాటంకంగా సాగే వీలుంది. ప్రాజెక్టును సవరించిన అంచనాల ప్రకారం రూ. 130 కోట్ల వ్యయం కానుంది. ఏడాదికేడాది నిర్మాణ ఖర్చు లు పెరుగుతూ అంచనా వ్యయం తడిసి మోపెడు అవుతోంది. సంగం ఆనకట్ట వద్ద త్వరితగతిన బ్యారేజిని నిర్మించి తమ కష్టాలు తీర్చాలని రైతులు కోరుతున్నారు.

కష్టాలు ఎప్పుడు తీరుతాయో

శ్రీనివాస చౌదరి, రైతు

సంగం ఆనకట్ట వద్ద నీటి సరఫరాకు ప్రతి ఏటా ఇసుక బస్తాల కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. బ్యారేజి నిర్మాణం జరిగి రైతుల కలలు ఎప్పటికి తీరుతాయో. ప్రభుత్వం, పాలకులు తగిన చర్యలు తీసుకుని రైతుల దశాబ్ధాల సమస్యల పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రైతుల కష్టాలు తీర్చే వారే లేరు...

వెంకటేశ్వర యాదవ్, రైతు

రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ప్రతి ఏటా అధికారులు, పాలకులు అందరూ చూస్తూనే ఉన్నారు. ఇదిగో బ్యారేజి నిర్మాణం అన్నారు సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటికీ నిర్మాణం పూర్తి కాలేదు. రైతులు తమ కష్టాలు తీర్చే వారి కోసం ఎదురు చూస్తున్నారు.

19వ మన్ కి బాత్ కార్యక్రమం

ప్రజాశక్తి - కావలి

దేశవ్యాప్తంగా 4వేలకు పైగా పట్టణాలలో స్వచ్ఛసర్వేక్షణ్ సర్వే జరుగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందుకూరి వెంకటసత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పెద్దపవని బస్టాండ్ సెంటర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ "19వ మన్‌కి బాత్ కార్యక్రమం" టి.విలో వస్తున్న సందర్భంగా అక్కడ టి.విని ఏర్పాటుచేసి ప్రధాని ప్రసంగం వినిపించారు. ఈ ప్రసంగంలోని ముఖ్య భాగాలను కందుకూరి తెలిపారు. 2018వ సంవత్సరంలో జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఆసియా ఖండంలోని 10 దేశాలకు చెందిన నాయకులు హాజరవుతున్నారని, దేశచరిత్రలో ఇటువంటి ఘట్టం ఎన్నడూ జరగలేదని, భారతీయులకు ఇది సంతోషకరమైన విషయమన్నారు.

కార్యక్రమంలో 32వ వార్డు టిడిపి అధ్యక్షులు పల్లపుకుమార్, వార్డు ఇన్‌చార్జి పల్లపు నారాయణ, కావలి అసెంబ్లీ కన్వీనర్, ఏరియా హాస్పిటల్ డైరక్టర్ సి.వి.సి.సత్యం, రాష్ట్ర మహిళామోర్చ కార్యవర్గ సభ్యురాలు పత్తిపాటి వరలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.


సుగుణమ్మను సన్మానిస్తున్న సిబ్బంది

తహశీల్దార్ కు సన్మానం

ప్రజాశక్తి - అల్లూరు

అల్లూరు తహశీల్దారు సుగుణమ్మ పదవి విరమణ కార్యక్రమం తహశీల్దారు కార్యాలయంలో ఆదివారం జరిగింది. అధికారులు ఆమెను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దారు సుగుణమ్మ తనకు సహకరించిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించినపుడు ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు హమీద్, ఇఒపిఆర్‌డి బ్రహ్మయ్య, సర్వేయర్ సూర్యనారాయణ, విఆర్‌ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.


శుభ్రం చేస్తున్న స్వచ్ఛభారత్ సభ్యులు

స్వచ్ఛభారత్ సభ్యుల శ్రమదానం

ప్రజాశక్తి - అల్లూరు

మండల కేంద్రం అల్లూరుపేటలో ఆదివారం స్వచ్ఛభారత్ సభ్యులు ప్రధాన రహదారులను శుభ్రపరిచారు. జ్యోతిరావు పూలే స్వచ్ఛభారత్ సభ్యులు ప్రధానరహదారిపై ఏర్పడిన చెత్తను తొలగించారు. అనంతరం సభ్యులు మాట్లాడారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ సభ్యులు టి.కృష్ణయ్య, బ్రహ్మానందరావు, వాసు, మల్లికార్జున, సిద్ధ యానాదిశెట్టి, సిద్ధ సారథి, ఉపాధ్యాయుడు గంగిరెడ్డిలు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కావలి

విశ్వబ్రాహ్మణ సంఘం కావలిశాఖ ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. స్థానిక వాయు నందన ప్రెస్ వీధిలోని విశ్వబ్రహ్మ భవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘ నాయ కులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం కావలిశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు టి.బ్రహ్మానందాచారి, బి.సుబ్బనాచారి, గౌరవ అధ్యక్షులు ఎంవి.శివకుమార్, వి.శ్రీనివాసాచారి, పి.దుర్గాచారి, కోశాధికారి వి.విధ్యాసాగర్ ఆచారి, పి.నాగాచారి, ఎస్.ఆనందాచారి, ఉపాధ్యక్షులు అద్దంకి వెంకటేశ్వరరావు, పి.రమేష్ఆచారి, పి.మాల్యాద్రి, ఎ.బాలబ్రహ్మాచారిలు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మాలకొండయ్య సేవలు ఆదర్శం

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఆత్మకూరు మునిసిపల్ కార్యాలయంలో గత మూడేళ్లుగా బిల్ కలెక్టరుగా విధులు నిర్వహిస్తున్న మాలకొండయ్య సేవలు ఆదర్శప్రాయమని ఛైర్‌పర్సన్ రాగి వనమ్మ కొనియాడారు. ఆదివారం మాలకొండయ్య ఉద్యోగ విరమణ సన్మానాన్ని మునిసిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాగి వనమ్మ మాట్లాడుతున్న మాలకొండయ్యను ఆదర్శంగా తీసుకుని తోటి ఉద్యోగులంతా బాధ్యతాయుతంగా అంకితభావ ధోరణితో విధులు నిర్వర్తించాలని కోరారు. అనంతరం సహోద్యోగులు మాట్లాడుతూ అందరితో కలసి మెలసి ఉండేవారని వివరించారు. తోటి ఉద్యోగులకు సలహాలు, సూచనలు ఇచ్చేవారని తెలిపారు. అనంతరం మాలకొండయ్య ఆయన సతీమణిని ఛైర్ పర్సన్ రాగి వనమ్మ, వైస్ ఛైర్మన్ చంద్రారెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు. 13వ వార్డు కౌన్సిలర్ బొగ్గవరపు శ్రీకాంత్ నారాయణ, 23 వార్డు కౌన్సిలర్ చెరుకూరు పద్మావతమ్మ, మునిసిపల్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

యువత అదుపునకు ఎస్ఐ చర్యలు

ప్రజాశక్తి-ఉదయగిరి

నూతన సంవత్సర వేడుకల్లో యువత మితిమీరిన వేగంతో బైక్‌లు నడపకుండా స్థానిక ఎస్ఐ ప్రభాకర్ తగు చర్యలు తీసుకున్నారు. స్థానిక బస్టాండు సెంటర్‌లో ఆదివారం బైకులపై స్వారీ చేసే వారిని అదుపు చేసేందుకు లైసెన్సులు, బండి కాగితాలను తప్పనిసరిగా తమ వద్ద ఉంచుకోవాలన్నారు. సంబంధిత ధ్రువపత్రాలు లేనివారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఫ్లెక్సీల ఏర్పాటుకు పోటీ

గొడవలు జరుగుతాయని జనం ఆందోళన

ప్రజాశక్తి-ఉదయగిరి

నూతన సంవత్సరం నేపథ్యంలో మండలంలోని పట్టణాలు, గ్రామాల్లో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు విరివిగా వెలిశాయి. ఆయా పార్టీల నాయకులు ఫ్లెక్సీలు వేసి స్థానిక బస్టాండు సెంటర్‌లోని మెయిన్ సెంటర్‌లో ఉంచేందుకు పోటీపడుతున్నారు. ఈ నేపథ్యంలో గొడవలు జరుగుతున్నాయని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో బెల్టుషాపులు, కోడిపందేలతో భయాందోళన చెందేవారమని, ప్రస్తుతం ఫ్లెక్సీల గొడవలు జరుగుతున్నాయంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఫ్లెక్సీల నేపథ్యంలో జరిగే గొడవలను నివారించాలని కోరుతున్నారు.

అర్జీలకు సమాధానం చెప్పరూ...

ప్రజాశక్తి-ఉదయగిరి

సమస్యలపై గతంలో అధికారులకు ఇచ్చిన అర్జీలకు సమాధానమే లేదని సిపిఎం మండల కార్యదర్శి కాకు వెంకటయ్య విమర్శించారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన ఆదివారం మాట్లాడారు. గతంలో నాలుగు విడతలుగా జరిగిన జన్మభూమి సభల్లో ఇచ్చిన అర్జీలకు ప్రభుత్వం పరిష్కారం చూపలేదన్నారు. జన్మభూమి పేరిట మరోసారి మోసం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ప్రజలు గమనించాలన్నారు. కలెక్టర్ స్పందించి నీటి సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. రానున్న వేసవిలో పశుగ్రాసాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు ఇవ్వాలన్నారు. పసుపు పంటకు గిట్టుబాటు ధర కల్పించి యార్డును పునరుద్ధరించాలన్నారు.మండల నాయకులు నాగూర్‌సాహెబ్, అమీర్‌బాషా, కామాక్షమ్మ, నాయబ్, వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, వెంకటసుబ్బయ్య పాల్గన్నారు.

నేడు 'జన్మభూమి-మా ఊరు'పై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు

మంగళవారం నుంచి ఆత్మకూరు మునిసిపాలిటీ పరిధిలో జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని చేపడుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమంపై అవగాహన సదస్సును సోమవారం మధ్యాహ్నం పురపాలక ప్రజలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు.

ముస్లిములకు ఎంఎల్ఎల టికెట్ల కేటాయింపులో

ప్రధాన రాజకీయ పార్టీల వివక్ష

ప్రజాశక్తి-ఆత్మకూరు

రాబోయే ఎన్నికల్లో జిల్లాలో ముస్లిం మైనార్టీలకు ప్రధాన రాజకీయ పార్టీలు ఎంఎల్ఎ టిక్కెట్లు కేటాయించాలని నెల్లూరు నగర మేయర్ అబ్దుల్ అజీజ్ డిమాండు చేశారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని త్రికోటేశ్వర కల్యాణ మండపంలో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు ముస్లిం మైనార్టీల పట్ల వివక్షత చూపు తున్నాయన్నారు.ముస్లిం మైనార్టీల సంఖ్య ఓటర్ల లెక్కల్లో తక్కువగా చూపుతూ రాజకీయ నాయకులు మోసాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. గతంలో నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో కేవలం 18వేలు మాత్రమే ముస్లిం మైనార్టీలు ఉన్నట్లు లెక్కలు చూపించారన్నారు. తన ఆధ్వర్యంలో పలువురి యువకులచే సర్వే చేయిస్తే నెల్లూరు నగరంలో 42 వేల మందికి పైగా ముస్లిములు ఉన్నట్లు తేలిందన్నారు. స్వాతంత్ర్య సమయంలో ముస్లిం యోధుల వీరగాథల్ని విద్యార్థుల పాఠ్య పుస్తకాల్లోకి చేర్చేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆత్మకూరులో అందరికీ అక్కరకు వచ్చేలా



మాట్లాడుతున్న అజీజ్

రూ. కోటి నిధులతో షాదీ మంజిల్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. మాజీ మునిసిపల్ వైస్ ఛైర్మన్ షేక్ సందానీ, 17వ వార్డు కౌన్సిలర్ షేక్ ఖాదర్‌బాషా, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు, వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు సర్దార్, జమ్రు, జమీర్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ముగిసిన గ్రిగ్స్ టోర్నమెంట్



బహుమతులు ప్రదానం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరురూరల్

ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న 96వ గ్రిగ్స్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు ఆదివారంతో ముగిశాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా అభిరాం ఆసుపత్రి అధినేత కె.వి. శ్రావణ్‌కుమార్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోట మనోహర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇందూరు నారసింహారెడ్డి, టిడిపి నాయకులు, మాజీ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ ఐ.వి.రమణారెడ్డి, వెంకటసుబ్బానాయుడు, 20వ వార్డు కౌన్సిలర్ మిరియం, రాష్ట్ర టిడిపి లీగల్‌సెల్ సభ్యులు ఎల్.వి.రమణయ్య, పిఇటి అసోసియేషన్ అమరావతి సెక్రటరీ పి.వి.రమణయ్య, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, కొత్తపల్లి హెచ్‌ఎం జాకబ్‌లు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి తమ పాఠశాలలో జోనల్ లెవల్ 96వ గ్రిగ్స్ మెమోరియల్ వేడుకలను జడ్‌పి ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. నాటి నుంచి ఈ వేడుకలు నిర్విరామంగా రాత్రివేళలతో సహా విద్యార్థులు వివిధ రకాల క్రీడల్లో పోటీ పడి గెలుపొందినట్లు తెలిపారు. 12 రకాల ఆటలు నిర్వహించారన్నారు. తమ పాఠశాల ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి కె.వెంకటేశ్వర్లు నేషనల్ మీట్‌లో పాల్గొనేందుకు ఢిల్లీకి వెళ్లారని తెలిపారు. అనంతరం అతిథులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, మెమోంటోలు అందజేశారు. వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, పిఇటిలు పాల్గొన్నారు.

'చిత్తు'లోనే నూతన సంవత్సరం

పేద బాలల్లో సంతోషం నింపని కొత్త సంవత్సరం



కేక్‌లు కొంటున్న ప్రజలు

ప్రజాశక్తి-ఆత్మకూరు

నూతన సంవత్సర ఆగమన వేడుకలు 'మాకు లేవా అంటూ నిరుపేద కుటుంబాలకు చెందిన బాల కార్మికులు మనోవేదన చెందుతున్నారు. ఆత్మకూరులో ఆదివారం ఎక్కడ చూసినా జనాభా రద్దీతో వస్త్రాలు, బేకరీ, పండ్ల, పూల దుకాణాల్లో ప్రజలు అధికసంఖ్యలో కొనుగోలు చేశారు. పట్టణంలో నిరుపేద బాల కార్మికులు పట్టణంలో రోడ్లపై చిత్తు కాగితాలు ఏరుకుంటూ కనిపించారు. వారికి 'చిత్తు'లోని నూతన సంవత్సరం

నిర్భంద విద్యా హక్కు చట్టం ప్రకారం బడి ఈడు పిల్లలు తప్పనిసరిగా చదువుకోవాల్సిందే. అయినా సరే ఇలాంటి చిన్నారులంతా జనవాసాల్లో తిరుగుతూనే ఉన్నారు. విద్యాశాఖ అధికార యంత్రాంగానికి ప్రైవేటు విద్యాసంస్థల నుంచి ముడుపులు వసూలు చేసుకోవడంలో ఉండే శ్రద్ధ ఈ బాల కార్మికులపై లేదంటున్నారు. బాల కార్మిక చట్టం అమలు దిశగా లేకపోవడం బాధాకరమంటున్నారు. విద్యాబోధన లేనిమూలంగా చాలా మంది చిన్నారులు చెడుదారిలో వెళుతూ చోరులుగా మారిపోయి బాల్యంలోనే నేర ప్రవృత్తికి చేరవుతున్నారు. బాల కార్మికుల చట్టం ప్రకారం వారిచే పనులు చేయించుకునే యజమానులు సైతం జరిమానా,జైలు శిక్ష విధించాలనే నిబంధనలున్నాయి. ఈ నియమావళి అమలు చేసే దిశగా విద్యాశాఖ, కార్మిక శాఖలు కృషి కృషి చేయాల్సిన అవసరముంది.



చిత్తు కాగితాలు ఏరుకుంటున్న బాలలు

మట్టి అక్రమ తరలింపు

ప్రజాశక్తి-సంగం

సంగం మండలం మక్తాపురం గ్రామంలో ఆదివారం అక్రమంగా మట్టిని తరలి స్తున్నారు.ఈ మట్టిని ఇటుకబట్టీలకు తరలించారు.సాగు చేసుకుంటున్న పొలాల్లోని మట్టిని తరలిస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటుక బట్టీలు నిర్వహించే వారు ఈ చర్యలకు పాల్పడుతున్నట్లు వారు పేర్కొన్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకుని అక్రమంగా మట్టి తరలింపును ఆపాలని కోరు తున్నారు.

చర్చకు రాని సమస్యలు

ప్రజాశక్తి-అనంతసాగరం

అనంతసాగర మండల సర్వసభ్య సమావేశం ఆదివారం ఎంపిపి కమతం శోభ అధ్యక్షతన ఎంపిడిఒ కార్యాలయంలో జరిగింది. అజెండాలో పొందు పరిచిన ఏ ఒక్క అంశంపై కూడా స్పష్టంగా చర్చించిన దాఖలాలు లేవు. మండలంలో వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగు తున్నాయి.సకాలంలో రైతులకు ఎరువులు అంది ంచాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నా ఆ దిశగా చర్చించలేదు. ప్రభుత్వ ఆసుపత్రిలో సక్రమంగా వైద్యం రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అన్ని శాఖల అధికారుల నివేదికలు చదివి సమావేశం ముగించారు. అధికారులు, ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్, అన్ని శాఖల అధికారులు, సర్పంచిలు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

దుకాణాల వద్ద సందడి

ప్రజాశక్తి-సంగం

నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు సంగంలో దుకాణాలు, బేకరీల వద్ద సందడి నెలకొంది. సంగంలో నూతన సంవత్సరాది సందర్భంగా కేకులను కొనుగోలు చేసే వారికి ఆఫర్లు కూడా ఇస్తున్నారు. పండ్లు, పూల దుకాణాలను అలంకరించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు.

మర్రిపాడు : మండలంలోని వివిధ గ్రామాల్లోని యువత 2017 సంవత్సరానికి వీడ్కోలు పలికింది. 2018కి స్వాగతం పలుకుతూ కేక్‌లు కట్ చేసేందుకు యువత అంతా సిద్ధమైంది.

రైల్వే కోడూరు రోడ్డు నిర్మాణం కలేనా!



ప్రజాశక్తి-వెంకటగిరి

వెంకటగిరి, రైల్వేకోడూరు రోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోయింది. కడప, నెల్లూరుజిల్లా మధ్య రావాణా సౌకర్యం కల్పించే ఈరోడ్డు ఏర్పాటు కాగితాలకే పరిమితమైంది. రోడ్డు వసతి కల్పిస్తామని పాలకులు ఇస్తున్న హామీలు నెరవేరడంలేదు. 1992లో అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.2కోట్లు నిధులు కూడా మంజూరు చేశారు. వెంకటగిరి నుంచి పాళెంకోట వరకు రోడ్డు నిర్మాణం సాగింది. అయితే అక్కడి నుంచి వెలుగొండ కొండల్లో పనులు జరగాల్సి ఉంది. అనుమతులు లేకపోవడంతో అటవీశాఖ అధికారులు పనులు అడ్డుకున్నారు. అటవీశాఖ క్లియరెన్స్ లేకపోవడంతో పనులు నిలిచిపోయాయి. అటవీశాఖ క్లియరెన్స్ కోసం అధికారులు ప్రతిపాదనలు పంపారు. వెలిగొండల్లో రోడ్డు నిర్మాణం జరిగితే ఎర్రచందనం స్మగ్లర్లు పేట్రేగిపోతారని, అటవీసంపద అక్రమంగా తరలిపోయేందుకు అవకాశం కల్పించినట్లు అవుతుందని ఆ శాఖ అధికారులు నివేదిక ఇచ్చారు. దాంతో అటవీశాఖ క్లియరెన్స్‌కు బ్రేకులు పడ్డాయి. అయితే రోడ్డు ఏర్పాటు చేస్తే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని వెంకటగిరిపట్టణ, కొండకింద గ్రామాల ప్రజలు చెబుతున్నారు. రోడ్డు పూర్తయితే వెంకటగిరి -రైల్వే కోడూరు మధ్య దూరం తగ్గిపోతుంది. అదేవిధంగా చెన్నైకి కూడా కోడూరువాసులకు ప్రయాణభారం తగ్గుతుంది. చెన్నై రాష్ట్రానికి కోడూరు నుంచి వెంకటగిరి వైపు వెళితే ప్రయాణదూరం తగ్గుతుంది. రైల్వేకోడూరు, వెంకటగిరి మార్గాన్ని ఏర్పాటు చేస్తే రావాణా సౌకర్యాలు పెరిగి ఈప్రాంత ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉంది.



ఎంసి చైర్మన్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

ఎఎంసి చైర్మన్‌కు సన్మానం

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమూరు సుధాకర్‌రెడ్డిని ఆదివారం ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యాన కార్యక్రమం జిరగింది. శ్రీలక్ష్మీ థియేటర్ సమీపాన పెట్రోల్ బంకు వద్ద అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017 ఏప్రిల్ నుంచి 2018 మార్చి వరకు వ్యవసాయ మార్కెట్ కమిటీకి రూ.1.10కోట్లు సాధించాలని లక్ష్యం పెట్టుకున్నామన్నారు. నవంబరు ఆఖరుకు రూ.76.10లక్షలు లక్ష్యం సాధించామన్నారు. సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండ లాల్లో పశువైద్యశిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఐదు శిబిరాలు ఏర్పాటు చేసి పశు వులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తామన్నారు. రైతు బజార్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపామని తెలిపారు. తడ మండలంలో 202, సూళ్లూరుపేటకి 239, దొరవారిసత్రానికి 180 రైతుబంధు కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. సూళ్లూరుపేట కోట పోలూరు క్రాస్‌రోడ్డు వద్ద అనధికారికంగా పశువుల సంత జరుగుతోందని తెలిపారు. దానిని మార్కెట్ కమిటీ ఆవరణలోనే ఒక ప్రాంతంలో అధికారికంగానే సంత ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్కడ నీటి తొట్లు, రేకుల షెడ్లు ఏర్పాటు చేస్తామని వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకుతోట రమేష్, అసోసియేషన్ నాయకులు మధురెడ్డి, చెంచయ్య, కారిజాత గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఐదో విడత జన్మభూమి

బుచ్చిరెడ్డిపాళెం: ఐదోవిడత జన్మభూమి కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభమ వుతుందని మండల ప్రత్యేక అధికారి టి.వెంకటస్వామి తెలిపారు. ఆదివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ గ్రామాలలో తిరిగి మౌలిక సదుపాయాలు పరిశీలించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయాలన్నారు. అదేరోజు గ్రామప్రొఫైల్ వెబ్‌సైట్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జన్మభూమి కార్యక్రమాలలో పదిరోజులపాటు రంగవల్లులు, వంటల పోటీలు నిర్వహించాలన్నారు. గెలుపొందినవారికి అదేరోజు సాయంత్రం బహుమతులు అందించాలన్నారు. ప్రతి గ్రామంలో జన్మభూమి కార్యక్రమాలు జరుగుతున్న సమయంలో ప్రతిరోజూ మెడికల్ క్యాంపులు నిర్వహించి పారిశుధ్యంపై దృష్టిసారించాలన్నారు. జీవన పరిమాణాలు మెరుగుపర్చుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జన్మభూమిలో సమస్యలు పరిష్కారమవుతాయని, గ్రామాలలోకెళ్లి ప్రజలకు తెలియచేయాలని కోరారు. జన్మభూమిలో అన్ని శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ సుజాత, తహశీల్దారు రవీంద్రబాబు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

350 క్యూసెక్కుల నీరు వదలాలని వినతి

గూడూరు:గూడూరు నియోజకవర్గానికి విడుదల చేస్తున్న నీటి సామ ర్థ్యాన్ని 350 క్యూసెక్కులకు పెంచాలని శాసన సభ్యులు పాశం సునీల్‌కుమార్ ఇరిగే షన్ అధికారులను కోరారు. ఆదివారం మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గంలోని పలు సమస్యలను జిల్లా మంత్రి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా గూడూరుకు తెలుగు గంగ కాలువ ద్వారా కండలేరు నీటిని 250 క్యూసెక్కుల వంతున వదులుతున్నారన్నారు. అవి చివరన ఉన్న చెరువులకు చేరే సరికి 50 క్యూసెక్కులు కూడా అందడం లేదని పేర్కొన్నారు. నీటిని విడుదల చేసే రోజులను తగ్గించి నీటి సామర్థ్యాన్ని 350 క్యూసెక్కులకు పెంచితే పరిష్కారం ఉంటుందన్నారు. లేని పక్షంలో కడదాకా చెరువులకు నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోతారని అధికారులకు ఆయన సమగ్రంగా వివరించారు. అలాగే దుగ్గరాజపట్నం కాలువ భూ సేకరణ వేగవంతం చేసి పనులను త్వరగా మొదలు పెట్టాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి 'జన్మభూమి'

సూళ్లూరుపేట: మండలంలో మంగళవారం నుంచి జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శివప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమ నిర్వహణకు నాలుగు బృందాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఎంపిడిఒ ఆధ్వర్యాన ఒక బృందం, తహశీల్దార్ ఆధ్వర్యాన మరో బృందం ఉంటుందన్నారు. తహశీల్దార్ బృందంలో ఎన్‌వి కండ్రిగ, కేశినేనిగుంట, కోటా పోలూరు, గోపాల్‌రెడ్డిపాళెం, మన్నె ముత్తేరి పంచాయతీలు, ఎంపిడిఒ ఆధ్వర్యాన చామంత మల్లాం, ఆబాక, దామా నెల్లూరు, కొరిడి, మతకాముడి పంచాయతీలున్నాయి. మండల పరిషత్ సూపరింటెండెంట్ ఆధ్వర్యాన బృందం మంగళంపాడు, మంగా నెల్లూరు, ఇలుపూరు, ఎలగల పన్నూరు, కుదిరి పంచాయతీల్లో జన్మభూమి జరుగుతుందని తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యాన సుగ్గుపల్లి, కడపత్ర, దామరాయ, ఉగ్గుమూడి పంచాయతీల్లో జన్మభూమి జరుగుతుందని తెలిపారు.

14,15 తేదీల్లో ఆటల పోటీలు



బుచ్చిరెడ్డిపాళెం: డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యాన జనవరి 14, 15 తేదీలలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ అధ్యక్ష, కార్య దర్శులు ఎస్‌కె.కరిముల్లా, దత్తశ్రీ కోటయ్య తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. పండుగ దినాలలో యువత ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొనాలని కోరారు. డివైఎఫ్ఐ మహిళా సంఘం కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కృషిచేస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాల వలన ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాలలో అపరిశుభ్ర వాతావరణం వలన దోమలు పెరిగి ప్రజలు రోగాలబారిన పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామాలలో మౌలికవసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో మెడబల్లి దుర్గాప్రసాద్, కొమ్మి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బుచ్చిరెడ్డిపాళెం: ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ ఆధ్వర్యాన బుచ్చిరెడ్డిపాళెం, రాపూరు తాలూకా 2018 క్యాలెండర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఎపిఎన్‌జిఓ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేఖర్‌రావు, రమణారెడ్డి పాల్గొని క్యాలెండర్లు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిదో తేదీన అన్ని జిల్లా తాలూకా కేంద్రాలలో సిపిఎస్‌కు వ్యతిరేకంగా కార్యక్రమంజరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పెంచలయ్య, వెంకటేశ్వర్లు, పులి సతీష్, రామకృష్ణ, ఎన్.విజలయక్ష్మి, ప్రేమలత, నీరజ, పద్మ, ఝాన్సీ, కృపావరం, వేణు, రాజేశ్వరి, ఆగ్నేశమ్మ, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండరు ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ నాయకులు



విద్యార్థుల 'సంక్షేమం' ఇలా..

పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో వారి భద్రత గాల్లో దీపంలా మారింది. వసతిగృహాల్లో విద్యార్థులు ఏమి చేస్తున్నారో.. ఎక్కడికి వెళ్తున్నారో పర్యవేక్షణ కూడా కరువైంది. ఇందుకు బాలాయపల్లి మండలం పిగిలాంలోని సాంఘిక సంక్షేమ వసతిగృహంలో జరిగిన సంఘటనే ఉదాహరణ. వసతిగృహం ప్రాంగణంలోని వంటగదిపైకెక్కి ఓ విద్యార్థి ఆదమరిచి నిద్రపోయాడు. ఆ విద్యార్థి పైకెక్కింది సిబ్బందికి తెలియదు. నిద్రలో జారిపడితే ప్రాణాలు గాల్లో కలిసిపోయేవి. విద్యార్థుల సంక్షేమాన్ని గాలికొదిలేశారనేదానికి ఈ సంఘటనే ఉదాహరణ.

-ప్రజాశక్తి- బాలాయపల్లి

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - విడవలూరు

విడవలూరులో 6, 7 తేదీలలో జరిగే సిపిఎం సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు పులిగండ్ల శ్రీరాములు, జొన్నలగడ్డ వెంకమరాజు, జిల్లా కమిటీ సభ్యులు తుళ్లూరు గోపాల్ కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 6వతేదీ 3 గంటలను ప్రదర్శన, 4 గంటలకు బహిరంగసభను నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం స్థానిక సాయిబాబా కళ్యాణమండపంలో ప్రజానాట్యమండలి వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు, పార్టీ భవిష్యత్తు ప్రణాళికలను తయారు చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్రకార్యదర్శి పెనుబల్లి మధు, సిపిఎం అఖిలభారత కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు వి. శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా ఉద్యమ నిర్మాత జక్కా వెంకయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మిరియం వెంకటేశ్వర్లు, అఖిల భారత వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షులు పాటూరు రామయ్య, తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమానికి పార్టీ సభ్యులు, సాను భూతిపరులు, శ్రేయోభిలాషులు, ప్రజాతంత్రవాదులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు

కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోపాల్, ఖాదర్‌మస్తాన్, బళ్ల సుధాకర్, వేనేటి సుధాకర్ తదితర మండల నాయకులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జక్కా వెంకయ్య

డివైఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ ముద్రించిన క్యాలెండర్లను మాజీ ఎంఎల్‌ఎ జక్కా.వెంకయ్య తన నివాసంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత సమాజం గురించి ఆలోచించాలన్నారు. భగత్‌సింగ్, చేగువేరాల ఆశయస్ఫూర్తితో పనిచేస్తున్న డివైఎఫ్ఐ లో యువత చేరాలన్నారు. డివైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉడతా ప్రసాద్, ఎం.బాలసుబ్రమణ్యంలు ఈ సందర్భంగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డివైఎఫ్ఐ చేసిన పోరాటాల్లో పాల్గొన్న యువతకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు బి.నరసింహా, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.నందకిరణ్, శ్రీకాంత్, శ్రీహరి, వెంకయ్య పాల్గొన్నారు.



కేక్‌ను కట్ చేస్తున్న విద్యార్థులు

నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

కొండాయపాళెం దళితవాడలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.భాస్కర్‌రావు విద్యార్థులతో కలిసి కేక్‌ను కట్ చేసి పంచారు. విద్యార్థులను భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

వాట్సాప్‌తో గ్రీటింగ్ కార్డులు కనుమరుగు

ప్రజాశక్తి - మనుబోలు

గతంలో జనవరి ఫస్ట్ అంటే మనకు మొదట గుర్తుకు వచ్చేది గ్రీటింగ్ కార్డులే. ఇప్పుడు వాట్సాఫ్ ప్రవేశంతో ఈ గ్రీటింగ్ కార్డులు కనమరుగవుతున్నాయి. అంగట్లో కొనేవారు లేక దుకాణాలు బోసి పోతున్నాయి. 20 సంవత్సరాల క్రితం వరకు గ్రీటింగ్ కార్డులకు మంచి క్రేజ్ ఉండేది. గ్రామాల్లో సైతం రూ.5 నుంచి 50 రూపాయల వరకు గ్రీటింగ్ కార్డులను విక్రయించే వారు. పట్టణంలో రూ.500 వరకు ధర పలికేది. అందమైన పువ్వులతో రకరకాల డిజైన్‌లతో ఆకట్టుకునేలా రూపొందించారు. కార్డు తెరిస్తే పాటతో మ్యూజిక్ వచ్చేది. అది ధర ఎక్కువగా ఉండేది. సినీ నటీ నటులతో తయారు చేసిన ఒక చార్టుకు 9 ఉండేవి. ఇవి 10 రూపాయల వంతు అమ్మేవారు. ఇప్పుడు ఈ గ్రీటింగ్ కార్డు అమ్మకాలు ఎక్కడా లేవు. దుకాణదారులు కొంటారన్న ఆశతో



వీటిని తీసుకువచ్చినా కేవలం అలంకార ప్రాయంగానే మిగిలి పోతున్నాయి. అప్పట్లో స్నేహితులు, బంధువులకు పోస్టల ద్వారా గ్రీటింగ్ కార్డులు పంపేవారు. నేరుగా వెళ్లి ఇచ్చేవారు. ఆ తర్వాత ఫోన్‌లో మెసేజ్ పంపడం మొదలుపెట్టారు. రెండేళ్లుగా ఆండ్రాయిడ్ ఫోన్‌లు రావడంతో అంతా వాట్సాప్‌ల ద్వారానే గ్రీటింగ్‌లు పంపుతున్నారు. ఈ ఏడాది వాట్సాప్‌ల ద్వారానే పంపు తున్నారు. ఇటీవల మీడియాలో జనవరి ఫస్ట్ మన సంప్రదాయమని ఉగాదే మన సాంప్రదాయం అంటూ ప్రత్యేక కథనాలు రావడంతో కొంత ప్రాధాన్యత తగ్గింది. భవిష్యత్తు దీనికి ప్రాధాన్యత ఉండదేమో అనిపిస్తోంది.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జనప్రకాషిణి సభ్యులు

జనప్రకాషిణి క్యాలెండర్ ఆవిష్కరణ

కావలి : స్థానిక అంబేద్కర్ బౌద్ధవిహార్‌లో ఆదివారం జనప్రకాషిణి సంస్థ ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమం జనప్రకాషిణి వ్యవస్థాపకులు జయప్రకాష్ ఆధ్వ ర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు పుల్లయ్యబోధి పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్లు

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

ఇళ్లులేని పేదలకు ప్రభుత్వ సూచించిన మూడు రకాల ఇళ్లు నిర్మించి ఇస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఆదివారం స్థానిక జనార్ధన్ కాలనీలో నిర్మాణంలో ఉన్న గృహ సముదాయ ప్రాంగణంలో లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆత్మకూరు, గూడూరు, నాయుడుపేట, వెంకటగిరి ప్రాంతాల్లో గృహసముదాయాల ఏర్పాటుకు పనుల చేపట్టామన్నారు. ఇప్పటి వరకు 43 వేల ఇళ్లు మంజూరు చేశామని, అవసరమైతే మరో 10 వేల ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. దేశంలో మొదటిసారిగా రాష్ట్రంలోని షీర్వాల్ టెక్నాలజీతో అత్యాధునిక వసతులో గృహనిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎండి దీవాన్, పురపాలక డైరెక్టరు కన్నబాబు, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కార్పొరేటర్ ఎస్‌కె సల్మా, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి నారాయణ